# HANNA KRUPA


Christian Devotional Monthly Magazine

సంపుటి : 8

సంచిక : 10


ప్రభువగు యెహోవాయే నాకు బలము

## విషయసూచిక


| | | |
|---|---|---|
| నా కుటుంబము... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| చాలని నేను- | కంచర్ల ప్రభుదాసు, నెల్లూరు | 4 |
| నిత్యజీవజలము | నిత్యజీవజలము మాసపత్రిక సౌజన్యంతో | 6 |
| శాశ్వత రక్షణ | రెవ.డా॥కె.జోసఫ్, ఒంగోలు | 8 |
| మహాయజ్ఞము | రెవ.డా॥బి.శాంసన్, చెన్నై | |
| | రెవ.డా॥పి.జె.పంచరత్నం, నంద్యాల | 10 |
| వెలుగు ఫలములు | శ్రీమతి బి.విమలారెడ్డి, హైదరాబాద్ | 12 |
| మదర్ తెరీసా | శ్రీ యడవల్లి ప్రసాదరావు, హైదరాబాద్ | 14 |
| విశ్వాసంలో ఓ మెట్టు | కొడవటికంటి | 16 |
| ఏప్రిల్ నెల ప్రశ్న | పంతగాని గ్రేషియస్ | 18 |
| ఇది పరిశుద్ధాత్మయేనా? | శ్రీ డేవిడ్ మింగ్స్, బైబిల్ ఉపదేశిని, చెన్నై | 19 |
| ఆయన మా నాన్నకాదు... | డా॥పి.సతీష్‌కుమార్, హైదరాబాద్ | 20 |
| సాక్ష్యము | గుబ్బం రమేష్, చిలంకూరు | 22 |
| యూదా ఇస్కరియోతు | రెవ. గోను రాజమణి, యు.ఎస్.ఏ. | 25 |
| అమృతధార | డా॥ కె. డేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 27 |
| యేసు కథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**చిరునామా :**

**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్

**హన్నాకృప**

పోస్ట్‌బాక్స్ - 51, 54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లౌపేట,

6వ లైను, ఒంగోలు- 1.


హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక


Founder :

**Kodavatikanti Emmanuel Rajendra,** B.A.,B.L.,

Editor :

**Nathaniel R. Kodavatikanti,** B.Th.,M.A.,(M.Phil)

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, HKMC, Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

D.A.O.,G.H.M.C., Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Rajareddy Hospital

Pulivendula

**Rev. Dr. K. Joseph**

Director, I.E.R.F. Ongole

**Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur


ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : **0890** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లౌపేట, ఒంగోలు

సెల్ : 9866716506

# నా కుటుంబము



పరిశుద్ధ గ్రంథములో మానవులకు ఇవ్వబడిన ఆజ్ఞలన్నీ మానవులు వాటిని అనుసరించి దీవెన పొందాలని సూచిస్తున్నవి. ఈ దీవెనలు పొందటానికి ఆత్మీయ జీవితానికి సంబంధం లేదు. మతానికి సంబంధము లేదు. దశమ భాగము విషయంలో దానిని ఎవరూ నిక్కచ్చిగా ఆచరించి నను బీదవానిగా ఉండడు. అంటే డబ్బు విషయంలో వెసులు బాటు సరిగా లేనివారు అప్పుల్లో ఉన్న వారు దశమ భాగము తీసి అంటే మలాకి 3:7-10 వరకు అక్షర క్రమంలో ఆచరించి నన్ను శోధించండి అని ప్రభువు అంటున్నాడు. అలాంటప్పుడు బీదలు ఎలా ఉంటారు?

అదే విధంగా కుటుంబ విషయములో నీ తండ్రిని, నీ తల్లిని సన్మానించు, నీవు భూమి మీద దీర్ఘాయుష్మంతుడివి అవుతావు. దీర్ఘాయుష్షు అంటే దేవుడిచ్చే ఆయుష్షు, ఆరోగ్య వంతమైన ఆయుష్షు. ఇది మందుల వలన వచ్చేది కాదు. దేవుని ఆజ్ఞను పాటించటం ద్వారా సంక్రమించేది.

తల్లిదండ్రులను సన్మానించుటము అంటే? వారి ప్రతి అవసరతను, నీ కుటుంబ సభ్యుల అవసరముల కంటే, నీ సొంత అవసరతల కంటే ముందుగా తీర్చటం అన్నమాట. వృద్ధులై, బలహీనులై తమ సొంత శరీరావసరతలను కూడా స్వయంగా తీర్చుకోలేని తల్లిదండ్రులను హీనంగా, విసు కుగా, కొంత ఎగతాళిగా చూస్తున్నామా? ప్రతి ఒక్కరికి తల్లిదండ్రులు ఉన్నారు. ప్రక్కింటి వారి విషయం కాక, మన కుటుంబములోని మన తల్లిని తండ్రిని వృద్ధాప్యంలో ఎంత గౌరవంగా ప్రేమగా చూస్తామో మనం అంత దీవించ బడతాము. మన తల్లికాని, తండ్రికాని మనకంటే ముందే చనిపోతారు. అంటే మనం వారిని సన్మానించి దీర్ఘాయుష్షు పొందే అవకాశం కొద్దికాలమే. ఇప్పుడే వారిని సన్మానించి దీవెన సంపాదించుకొంటే మంచిది కదా!

భక్తిపరుడైన కొర్నేలి యొక్క భక్తి మాత్రమే కాక ఆయన చేసిన ధర్మకార్యాలు కూడా పేతురును అతని ఇంటికి వచ్చే టట్లుగా చేశాయి.

కొంతకాలం క్రితం తల్లిదండ్రుల విషయంలో దీర్ఘా యుష్షు మీద వ్రాసిన సంపాదకీయము చదివి హైదరాబాద్‌లో సోఫియా 'నాకు నా తల్లిదండ్రులలో ఒకరు ఇప్పుడు లేరు. ఒక్కరే మిగిలారు. నేను పోగొట్టుకొనిన దీవెన ఏమిటో నాకు అర్థమయింది. కనుక మిగిలి ఉన్న వారి విషయంలో సన్మానించటానికి వీలు కలిగింది' అని వ్రాశారు.

అయితే తల్లి కాని, తండ్రి కాని మన యొద్ద నుండి తీసికొనిపోబడిన తర్వాత కూడా వారిని సన్మానించ వచ్చును. మన దగ్గర లేని వారిని మనం ఎలా సన్మానించగలమా అని ఆలోచిస్తే, ప్రార్థిస్తే దారి దొరుకుతుంది.

నాకు ఒక మంచి స్నేహితుడు ఉన్నాడు. మంచి క్రైస్తవ కుటుంబం నుండి వచ్చాడు. వారి తండ్రి పదవీ విరమణ చేసిన తర్వాత ఇరవై సంవత్సరాలు సేవ చేశాడు. తన బిడ్డల నందరిని దైవభక్తిలో పెంచినందున అందరూ మంచి కుటుం బాలు కలిగి ఉన్నారు. హన్నాకృపలో వారి సాక్ష్యము ప్రచు రించాలని నేను కొన్ని సంవత్సరాలుగా ప్రయత్నించినప్ప టికీ నాకు సాధ్యపడలేదు.

అంటువంటి సందర్భాలు చాలా ఉన్నాయి. ఆదర్శ వంతమైన క్రైస్తవ జీవితాలు కొనసాగించిన తండ్రులు తల్లులు ఈ లోకములో నుండి వెళ్ళిపోయారు. వారి జీవితం నేటి తరానికే కాక రాబోయే తరాల వారికి మార్గదర్శకంగా ఉండాలని హన్నాకృప ఆశయం.

మనలను విడిచి వెళ్ళిన ఆదర్శవంతమైన క్రైస్తవ జీవితము జీవించిన తల్లిదండ్రుల జీవితాన్ని ఇతరులకు తెలియజేయటం వారిని సన్మానించటం కాదా?

"నా కుమారుడా నీ తండ్రి ఉపదేశము ఆలకింపుము - నీ తల్లి చెప్పు బోధను త్రోసివేయకుము. అవి నీ తలకు సొగసైన మాలికయు నీ కంఠమునకు హారములునై యుండును" సామెతలు 1:8,9.

సాక్ష్యము

# చాలని నేను - చాలిన నా ప్రభువు



( రెవ. కంచర్ల ప్రభుదాసు )

డొనీహాల్‌లో సంఖ్యాపరంగా తక్కువగా వున్నా రాను రాను అభివృద్ధి చెందుతూ వచ్చింది. మా పరిచర్యలో ప్రతి ఉదయం 5 గంటలకు ప్రాతఃకాల ఆరాధన ప్రారంభించి బడినది. చర్చి బాల్కని ప్రక్కన వున్న గది కాపరి ప్రార్ధన గదిగా బహు ఆశీర్వాదకరంగా వాడబడింది. ఆ గదిలో ఏకాంతముగా ప్రభువుతో గడిపిన ఘడియలు నా ఆత్మీయ అభివృద్ధికి ఎంతో ఎదుగుటకు సహాయపడ్డాయి. ఆ సమయంలో వి.బి.యస్. క్రొత్తగా 1985లో ప్రారంభించ బడింది. ఆనాటి సండేస్కూలు నెల్లూరు పట్టణములో ఐదు సెంటర్లుగా ఏర్పాటు చేయబడింది. అవి నిప్పో దగ్గర, శాంతినికేతన్ స్కూల్లో, సుజాత నగర్‌లో, మైపాడు గేటు దగ్గర, ముత్యాలపాళెంలో కూడా జరిగేవి. ఆనాడు సువార్త పరిచర్యలో శ్రీ డాక్టర్ కె.బి.జయకుమార్‌గారు, పి. సాల్మన్‌గారు, శ్రీమతి సరోజమ్మరిచర్డ్‌గారు బహుగా ప్రయాసపడినారు. ఈ వి.బి.యస్‌లో పిల్లల సంఖ్య దాదాపుగా 300 మందికి పైగా పెరిగింది. వి.బి.యస్. పరిచర్యకు సంఘములోని కొన్ని కుటుంబాల వారు పిల్లల కొరకు అల్పాహార విందు అందించేవారు. 1986లో నెల్లూరు పట్టణంలో ఆధ్యాత్మికమైన ఉజ్జీవ సభలు సి.ఎ.యమ్. హైస్కూలు ఆవరణలో జరిగినవి. అప్పటి నుండి ప్రతి సంవత్సరము ఎంతో ఉజ్జీవముగా గొప్ప గొప్ప దైవజనులను రప్పించి సువార్తను వెదజల్లు భాగ్యములో దాదాపు పది వసంతాలు ప్రభుయేసు మమ్ములను బలంగా వాడుకున్నాడు. ఆనాటి సంఘ క్వయర్ యౌవస్తులు పాడిన ప్రోత్సాహకరమైన కీర్తనలు నేటికీ పాడబడుతున్నాయి. అదే సంవత్సరము సమాజము వారు ప్రోత్సహించబడి ఒక దినము రిట్రీట్ ప్రారంభించినారు.

1987, నవంబర్ రెండవ శనివారము స్త్రీల రిట్రీట్ మొట్టమొదటిసారిగా డొనీ సంఘము వారు పట్టణ అనేక శాఖల మధ్య సమైఖ్యత సంఘీభావములను పెంపొందించే కార్యక్రమము ప్రారంభించినారు. నేడు ఆ కార్యక్రమము అనేక సంఘములు చేయుట ఆశీర్వాదకరము. నేను కాపరిగా వచ్చిన సమయములోనే యూత్ మధ్య పరిచర్య సాగుచున్నది. ఆ సమయంలోనే మానక ప్రతి సంవత్సరము యూత్ రిట్రీట్‌ను కొనసాగించుటలో సువార్తను వెదజల్లుటలో పరిచర్యలో పాల్గొని వారి వారి తలాంతులను వాడుటలో ఎంతో ప్రోత్సాహించ బడిరి. తుఫాను సమయములలో బట్టలను, ధాన్యమును సేకరించి ఆయా ప్రాంతాలలో అందించేవారం. సంఘములో కీ.శే. రెవ. విక్టర్ ఇమ్మానుయేలుగారు క్రిస్‌మస్ సమయంలో పట్టణములోనే ఒక ప్రత్యేక కార్యక్రమము "క్రిస్మస్ గానలహరి" ప్రారంభించినారు. ఆనాడు కీ.శే. కంచర్ల క్రిస్టఫర్‌గారు, కీ.శే. గుర్రం సుధాకర్‌గారు, శ్రీ జె. జయకుమార్‌గారలు క్రీస్తు జయంతికి రూపకల్పన చేసి ఆధ్యాత్మిక ఉత్సాహమును ఈ పట్టణానికి అందించారు. నేను కాపరిగా మా పరిచర్య ప్రారంభించిన సమయంలో గానలహరిని ఎంతో ప్రోత్సాహించి శ్రీ పి. శ్యాంసన్‌గారు, శ్రీ జి. అరుణకుమార్‌గారు, శ్రీ కిరణ్‌గారు, శ్రీ గంట థామస్‌గారు, శ్రీ బిల్లిగారు, శ్రీమతి అనితగారు, శ్రీమతి సంధ్యగారలు ఇదివరకు గానలహరిని రూపుదిద్దిన వారితో కలిసి పట్టణములో సంగీతపరమైన సువార్తను వెదజల్లుట ద్వారా అనేకసార్లు క్రిస్మస్ రాత్రి కస్తూరిబా కళాక్షేత్రంలో ప్రదర్శించబడింది. సంఘము పేరును తెలుగు రెండవ బాప్టిస్టు సంఘము అని చెప్పుటలో అనేకమందికి అపోహ కలిగించుచున్న కారణమున ఆ పేరును 'బాప్టిస్టు సంఘము డొనీహాల్'గా మార్చబడినది. డొనీ దొరగారు కట్టించిన మందిరము ఆరాధనలకు చాలినంత వుందుట వలన ఆ ప్రాపర్టీని సమావేశము వారి ద్వారా బాప్టిస్టు సంఘమునకు వ్రాయించుకొని మందిరమును విస్తరించుటకు ప్రారంభించినాము. అద్భుతమైన దేవుడు సంఘ విస్తరీకణ పనులలో బహుగా ఫలించి పూర్తి చేయుటకు సహాయ పడినాడు. పాస్టరమ్మగారు స్త్రీల సమాజముతో కలిసి రూ. 25,000/- లు సేకరించి ఇవ్వగలిగినారు. సంఘములో స్త్రీల సమాజము వారు హాస్పిటల్లోను, నిర్మల హృదయభవన్‌లోని వృద్ధులకు, వ్యాధిగ్రస్తులకు ప్రతినెల ఒకసారి పండ్లు, ఫలములను పంచేవారు. ప్రతి క్రిస్మస్ రోజు సాయంత్రం జైలులో దాదాపు ఒకటిన్నర గంటలపాటు సంగీతమును,

సువార్తను అందించి ప్రార్థన చేసి స్వీట్లు, పండ్లను పంచేవారము. ప్రతి డిసెంబరు నెల చుట్టు ప్రక్కల గ్రామాలలో పనిచేసే సంఘకాపరులకు 30 మందికి క్రిస్మస్ బహుమతిని అందజేసేవారము. సంఘములో నిరుపేదలు ప్రభువునందు నిద్రిస్తే సంఘము వారి కొరకు 2000/- రూపాయలను సహకారముగా అందించేవారము. స్త్రీల సమాజము వారు ఉచిత భోజన ఏర్పాట్లు చేసేవారు. ఈ విధంగా సంఘము దాతృత్వములో అందె వేసిన చేయిగా తన హస్తాన్ని అనేకులకు అందించింది. గ్రామీణ సువార్తలో భాగంగా మొట్టమొదటి సారిగా పొట్టెపాళెంలో ఒక మందిరము నిర్మించినాము. వారం వారం సువార్త దండయాత్ర ఎంతో ప్రోత్సాహకరంగా గ్రామీణ సేవ కొనసాగించబడింది. ప్రతి రెండవ శుక్రవారము ప్రార్థన సమాజము సంపూర్ణ రాత్రి ప్రార్థనలు చేసేవారము. ప్రార్థన చేసే చేతులు సహకరించే చేతులుగా వుండాలి అని ప్రార్థన సమాజము వారిమే కొంత కానుకలను వేసుకొని దాదాపుగా నలుగురు విద్యార్థులను రామాయపట్నంలో సెమినరీ చదివించేవారము. హైదరాబాద్‌లోని ఎ.సి.టి.సిలో చదివిన డౌనీహాల్ ప్రాంతీయ సంఘకాపరిగా వున్న పాస్టరు శ్రీ సి.హెచ్.అనిల్‌గారిని కూడా ప్రార్థన సమాజము వారే బి.డి. చేయించారు. నారాకోడూరులో పరిచర్య చేయుచున్న పాస్టర్ శ్రీ జాన్‌గారిని కూడా ప్రార్థన సమాజము వారే చదివించ గలిగినారు. ఆ సమయంలోనే రెవ. శ్రీ బాలాజీసింగ్రైజర్ యం.టి.హెచ్.గారు, శ్రీ ఎ.యమ్. జోసఫ్, బి.డి.గారు, నెల్లూరు, పాస్టర్ శ్రీ బి.టి సునీల్‌వర్మ, బి.డి.గారు, నెల్లూరు, పాస్టర్ శ్రీ ఎ. ఎఫ్రాయిమ్‌గారు, కోవూరు వీరందరూ డౌనీ హాల్ సంఘములో సభ్యులుగా వుండి ఇతర ప్రదేశాలలో సువార్త సేవ చేయుచున్నారు. ప్రత్యేకించి డిసెంబర్ 31వ తేది రాత్రి నూతన సంవత్సర ప్రారంభ సమయమున 85, 86వ సంవత్సరములలో చాలా తక్కువ మంది వచ్చేవారు. వాగ్దానాలు ఇవ్వడం 84వ సంవత్సరములో ప్రారంభించాము. కొంత విమర్శ ఎదుర్కొన్నా జనాభా పెరిగింది. మరియు కీ.శే. గుర్రం సుధాకర్ కలం నుండి బైబిల్లో బాప్తిస్మం ఇచ్చు యోహాను చరిత్ర 'బలిపీఠం దద్దరిల్లింది' అనే నాటికను వ్రాయగా రెవ. కంచర్ల ప్రభుదాసుగారు యేసుక్రీస్తు పాత్రలోను, గుర్రం సుధాకర్ గారు బాప్తిస్మమిచ్చు యోహానుగాను, జార్జి స్టీవెన్‌గారు హేరోదుగాను, సైతాను పాత్రలో సెక్టన్ జోసెఫ్ మరికొందరు కలిసి వరుసగా మూడు సంవత్సరాలు డ్రామాను ప్రదర్శించితిమి. డిసెంబర్ 31వ తేది ఆ నాటక ప్రదర్శనకు, స్త్రీలు యౌవనస్థులతో పాటు, దాదాపు 500కు మించిన జనాభా హాజరగుట ఒక నూతన అనుభవము. బలిపీఠము దద్దరిల్లింది డ్రామా నెల్లూరులోనే కాక మరికొద్ది స్థలములలో క్రీస్తు మహిమార్థమై ప్రదర్శించబడినది.

1988లో నేను ఊహించని, ఆశించని అమెరికా దేశములోని వర్జీనీయాలోని చల్‌స్టాన్ పట్టణములోని బాప్టిస్టు టెంపుల్ వారి ఆహ్వానము మరియు డాక్టర్ కుమారి ఆలిస్, యం.ఫిన్‌లే, డాక్టర్ కుమారిబేర్‌ల ప్రోత్సాహముతో ఆ సంఘ అసోసియేటెడ్ సంఘ కాపరిగా కొన్ని మాసములు అక్కడి రాష్ట్రములలో సౌహార్థిక పర్యటన చేయుటకు ప్రభువైన యేసుక్రీస్తు నాకు ద్వారాలు తెరవడము నా జీవితములో ఎంతో ప్రోత్సాహకరము. నేను కొన్ని మాసములు రెవ. నల్ల థామస్ కలిసి వుండగలిగినాము. వారితో ఆ అనుబంధము వారు చూపిన ప్రేమ మరువలేనిది. ఆ సమయంలో 15 రోజులు గ్రీన్‌లేక్ మిషనరీ కన్వెన్షనలోను, వాషింగ్టన్ డి.సి. కలువరి బాప్టిస్టు చర్చి వార్షికోత్సములోను మరి ఇంక ఎన్నో నూతనకరమైన కార్యక్రమములు మాకు ఎంతో ఆధ్యాత్మిక ఉత్సాహము కలిగించినవి. మరలా 1991వ సంవత్సరములో అమెరికాలోని చల్‌స్టాన్ బాప్టిస్టు చర్చివారు వారి సంఘములో కన్వెన్షన్ జరుగుచుండగా ఆహ్వానించినారు. ఈ ఆహ్వానము మేరకు లండన్ కన్వెన్షన్‌లో పాల్గొనే తరుణము ఆశ్చర్యకరుడైన నా ప్రభువైన యేసుక్రీస్తు నాకు అనుగ్రహించాడు. ఆ సమయంలో డౌనీ సంఘము ఎంతో ఔదార్యము చూపినది. నా కుటుంబమునకు సంపూర్ణ సహాయ సహకారము అందించారు. నేను విదేశీ పర్యటన ముగించుకొని తిరిగి సంఘమునకు వచ్చి సంఘముతో కలిసి సి.ఏ.యం. కాంపౌండ్, యస్.టి.బి.సి. ప్రాంగణంలో రెవ. బి. విక్టర్ ఇమ్మానియేలుగారు ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ కౌన్సిలుకు సెక్రటరీగా వున్న సమయంలో 1989వ సంవత్సరము మే నెలలోను 1991వ సంవత్సరము మే నెలలోను అంతర్ జాతీయ దైవజనులతో నేను కూడా వాక్య సందేశము అందించే తరుణము వారి ద్వారా ప్రభువు నాకు ద్వారాలు తెరిచారు. ఆ మంచి తరుణము నుండి ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంస్థలలో దైవోపదేశకునిగా నేటికిని వాడబడుచున్నాను. (సశేషం)

# నిత్యజీవజలము



ఇలాగే ఒకసారి అమెరికాలోని ఓక్లహోమా రాష్ట్రములో ఒక బాప్టిస్టు సంఘ పాస్టర్‌గారైన రెవ. విల్‌బర్ నకల్స్ ఆయన సంఘ సభ్యులు జాతీయ దృష్టిని ఆకర్షించడానికి ఆ సంఘములో బైబిల్ ఆపకుండా చదవటం మొదలు పెట్టారు. ఒక బుధవారం ఉదయం సరిగ్గా 9 గంటలకు పాస్టర్ నకల్స్‌గారు ప్రసంగ వేదికనెక్కి 'ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను' అని మొదలు పెట్టి దాదాపు పదిహేను నిమిషాల అనంతరం అదే స్థలమంలో మరియొక సంఘ సభ్యురాలు పాస్టరుగారు ఆపిన దగ్గర్నుండి చదవడం ప్రారంభించారు. ఇలా ఒకరి తర్వాత ఒకరు చదువుతూ ఆదికాండం, నిర్గమకాండం ఇలా పాత నిబంధన కొత్త నిబంధన పుస్తకం వెంబడి పుస్తకం చదువుతూ చివరిగా ఆదివారం తెల్లవారు జామున 3 గంటల 55 నిమిషాలపుడు ఒక పాప ప్రకటన గ్రంథంలోని ఆఖరి వచనం 'ప్రభువైన యేసుక్రీస్తు కృప పరిశుద్ధులకు తోడైయుండును గాక! ఆమేన్' అని చదవటంతో పూర్తి అయిందట. ఇలా చదవడానికి దాదాపు 78 గంటల 55 నిమిషాలు పట్టింది. మంచిదే ఇది ఒక సవాలే మనందరికి. చదవడమే కాదు దానిని అర్థం చేసుకొని అనుసరించి నడచి మనకు ఇతరులకు మేలుకరంగా ఉండాలి. ప్రతి చదువరికి ఒక ఆసక్తికరమైన బైబిల్ భాగం ఉండవచ్చు. కొందరికి ప్రవచన పుస్తకాలు, కొందరికి సువార్తలు, కొందరికి పత్రికలు, కొందరికి ప్రకటన, కీర్తనలు, సామెతలు, యోబు అలాగే కొందరికి కొన్ని అధ్యాయాలు కీర్తనలు 23, 1కొరింథి 13వ అధ్యాయం లేదా వచనాలు యోహాను 3:16, రోమా 6:23, ఇలా అనేకం. బైబిల్ గ్రంథములో పుస్తకములలో ఒక అనుబంధము కనిపిస్తుంది. ముందుగా చెప్పుకున్నాము మొదటి పుట నుండి ఆఖరి పుట వరకు ఒకే అంశము 'యేసుక్రీస్తు – మానవాళి రక్షణ' కనిపిస్తుంది కదా!

బైబిల్లో ఆయన భక్తులు అనేక చోట్ల ఈ వాక్యమును వారి అనుభవములో ఏమి చెప్పారో చూద్దాం!

'దుష్టుల ఆలోచన చొప్పున నడువక పాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు' కీర్తన 1:1,2. ఈ వాక్యమును బట్టి చూస్తే కీర్తనాకారునిలో ధర్మశాస్త్రమును చదవాలని, ధ్యానించాలనే ఒక తపన, ఆశ, తృష్ణ, ధ్యానించడం వలన కలిగే కొదువలేని నిత్యానందకరమైన జీవితము తెలుస్తుంది. అందుకే కీర్తన 119:103వ వచనములో కీర్తనాకారుని ఈ వాక్యములు తన జిహ్వకు ఎంతో మధురములుగాను నోటికి తేనెకంటే తీపిగాను ఉన్నవని వ్రాశాడు. కీర్తన 19:10లో బంగారు కంటెను విస్తారమైన మేలిమి బంగారు కంటెను కోరదగినవి తేనెకంటెను జుంటితేనె ధారలకంటెను మధురమైనవిగాను, కీర్తన 119:127లో బంగారుకంటెను అపరంజికంటెను ప్రియ మైనవిగాను కీర్తనాకారుడు వ్రాస్తాడు.

అలాగే ఒకసారి యేసుక్రీస్తువారు తనను నమ్మిన యూదులతో తాము శిష్యులుగా ఉండగోరిన యెడల వాక్యమందు స్థిరులైయుండవలెనని చెప్పడం గమనార్హం (యోహాను 8:31). మోషే చనిపోయిన తర్వాత, నాయకత్వమునకు వచ్చిన యెహోషువతో యెహోవా దేవుడు – 'ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపో కూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు' (యెహోషువ 1:8) అని సెలవిచ్చిన ఈ ప్రతి మాటలో ఆజ్ఞలు, వాగ్దానాలు కనిపిస్తున్నాయి.

"మీరు వినుమాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారము ప్రవర్తించువారునై యుండుడి... విని మరచువాడు కాక క్రియను చేయువాడైయుండి తన క్రియతో ధన్యుడగును' (యాకోబు 1:22,25). పౌలు కొలస్సియులకు 'క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి' (కొలస్సి. 3:16) అని వ్రాస్తాడు.

యేసుక్రీస్తు వారి పరిచర్య దినాలలో ఒక స్త్రీ ఆయనను చూచి 'నిన్ను మోసిన గర్భమును నీవు కుడిచిన స్తనములును ధన్యములైనవని కేకలు వేసి చెప్పగా ఆయన అవునుగారి మరి దేవుని వాక్యము విని దాని గైకొనువారు మరి ధన్యులు' అని చెప్పెను (లూకా 11:27,28).

ఇలా చెప్పుకుంటూ పోతే ఈ వాక్యము యొక్క బలమైన శక్తి, గుణగణాలు కష్టసమయాలలో మనకిచ్చు ఆదరణ కనిపిస్తుంది.

1. యెహోవా వాక్కు చేత ఆకాశములు కలిగెను. ఆయన నోటి ఊపిరిచేత వాటి సర్వసమూహము కలిగెను. కీర్తన 33:6.
2. ఆయన తన వాక్కును పంపి వారిని బాగుచేసెను. ఆయన వారు పడిన గుంటలల నుండి వారిని విడిపించెను కీర్తన 107:20.
3. వాటి వలన (యెహోవా న్యాయవిధులు) నీ సేవకుడు హెచ్చరిక నొందును. వాటిని గైకొనుట వలన గొప్ప లాభము కలుగును. కీర్తన 19:11.
4. నా ప్రాణము మంటిని హత్తుకొనుచున్నది. నీ వాక్యము చేత నన్ను బ్రదికింపుము. కీర్తన 119:25.
5. యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది. అది ప్రాణమును తెప్పరిల్లచేయును. కీర్తన 19:7.
6. యెహోవా న్యాయవిధులు సత్యమైనవి. అవి కేవలము న్యాయమైనవి. కీర్తన 19:9.
7. అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడు నిలుచును. 1పేతురు 1:25.
8. నీ మాట మిక్కిలి స్వచ్ఛమైనది అది నీ సేవకునికి ప్రియమైనది. కీర్తన 119:140.
9. నీ ఉపదేశము వలన నాకు వివేకము కలిగెను. తప్పు మార్గములన్నియు నాకసహ్యములాయెను. కీర్తన 119:104.
10. నీ ధర్మశాస్త్రమును ప్రేమించు వారికి ఎంతో నెమ్మది కలదు. వారు తూలి తొట్రిల్లుటకు కారణమేమియు లేదు. కీర్తన 119:165.
11. యౌవనులు దేనిచేత తమ నడతను శుద్ధిపరచు కొందురు? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనేగదా! కీర్తన 119:9.
12. దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులు గల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచూ, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది.
13. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుట కును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుట కును ప్రయోజనకరమై యున్నది.
14. వేలకొలది బంగారు నాణెముల కంటె నీవిచ్చిన ధర్మశాస్త్రము నాకు మేలు. కీర్తన 119:72.
15. నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది. కీర్తన 119:105.
16. అది (వాక్యము) నా హృదయములో అగ్నివలె మండుచు నా యెముకలలోనే మూయబడి యున్నట్లున్నది. యిర్మీయా 20:9.
17. నా మాట అగ్నివంటిది కాదా? బండను బద్దలు చేయు సుత్తెవంటిది కాదా? యిర్మీయా 23:29.
18. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మఖడ్గమును ధరించుకొనుడి.

ముగించేముందు మూడు మాటలు చెప్పుకుందాము. 'పరిశుద్ధ ప్రవక్తలచేత పూర్వమందు పలుకబడిన మాటలను ప్రభువైన రక్షకుడు మీ అపొస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకము చేసికొనవలెనను విషయమును మీకు జ్ఞాపకము చేసి, నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను' 2పేతురు 3:2.

'ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములను విను ప్రతివానికి నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా – ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపిన యెడల, ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్ళు దేవుడు వానికి కలుగుజేయును, ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసిన యెడల, దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను పరిశుద్ధ పట్టణములోను వానికి పాలులేకుండ చేయును' ప్రకటన 22:18,19.

(సశేషం)

# శాశ్వత రక్షణ

**(రక్షణ యొక్క శాశ్వత భద్రత)**

ఇశ్రాయేలీయుల అరణ్య ప్రయాణములోని దేవుని ఉద్దేశము ఏమైయున్నది? (ద్వితీయో.6:23) 'మనలను దానిలో ప్రవేశ పెట్టుటకు మనలను అక్కడ నుండి రప్పించెను' అని మోషే చెప్పినట్లు ఇశ్రాయేలును రక్షించుటలో వారిని అరణ్య ప్రదేశములో విడిచి పెట్టుటకు కాక వారిని కానాను దేశమునకు చేర్చుట దేవుని ముఖ్య ఉద్దేశమై యున్నది. అబ్రాహాముతో దేవుడు చేసిన వాగ్దానమును బట్టి (ఆది. 22:18) ఇశ్రాయేలీయులు వాగ్దాన భూమిలో ప్రవేశించుట ద్వారా భూమి మీదనున్న జనాంగము లన్నిటికి ఆశీర్వాద కారణముగా నుండుటయే దేవుని ఉద్దేశమై యున్నది. తమ విమోచన, రక్షణ వెనుకనున్న దేవుని ఉద్దేశములను తెలుసుకొనుటకై ఇశ్రాయేలీయులు మొదట దేవుని గూర్చి, ఆయన మార్గములను గూర్చి తెలుసుకోవాలి. వారు ఆయన ద్వారా నడిపించబడుట, ఆయన స్వరము వినుట అవసరమై యున్నది. నేను పరిశుద్ధుడను కనుక మీరును పరిశుద్ధులు కావలెను' (లేవీయ.11:45) అని చెప్పినట్లు వారు పరిశుద్ధులుగా మారాలి. 'మీ దేవుడైన యెహోవా మీకాజ్ఞాపించిన మార్గములన్నిటిలో నడుచుకోవలెను' (ద్వితీ.5:33) నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను' (ద్వితీ.6:5). 'ఆహారము వలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతి మాట వలన నరులు బ్రతుకుదురు'. ఆయన ఆజ్ఞలను నీవు గైకొందువో లేదో నిన్ను శోధించి, నీ హృదయములో నున్నది తెలుసుకొనుటకు' అని (ద్వితీ.8:2) తెలియు చున్నది. ఇశ్రాయేలీయులు మొదట గొఱ్ఱెపిల్ల రక్తము ద్వారా విమోచించబడి, ఐగుప్తు నుండి విడుదల పొంది, మేఘము లోను, సముద్రము ద్వారా బాప్తిస్మము పొంది అరణ్య ప్రదేశమునకు తీసుకొని రాబడినారు. ఈ కార్యక్రమము లన్నియూ ముగించబడిన తర్వాత మాత్రమే, దేవుడు వారికి తన వాక్యమును బలులతో కూడిన ఆరాధన కొరకై ప్రత్యక్ష గుడారమును అనుగ్రహించాడు. వారు విమోచించబడి, రక్షించబడిన తర్వాత మాత్రమే వారు దేవుని వాక్యమునకు విధేయులై, దేవునిలో నడుచునట్లు ఆజ్ఞాపించబడినారు.

ఇది మన క్రైస్తవ అనుభవానికి సాదృశ్యంగా కనబడుట లేదా? మనము విమోచించబడకుండా, నూతన జన్మ అనుభవము లేకుండా దేవుని సేవించలేము. " మనము మన పాపముల చేతను, అపరాధముల చేతను చచ్చినవారము" (ఎఫెసి 2:1). ఎవరునూ చనిపోయిన వ్యక్తి వలన ఏ కార్యమును ఆశించరు కదా! పుట్టక మునుపే ఒక వ్యక్తి వలన ఏ కార్యమును ఆశించరు కదా! పుట్టక మునుపే ఒక వ్యక్తి తన తండ్రికి విధేయుడై యుండాలని ఎలా అడగగలం? తన భార్య గర్భములో వున్న బిడ్డ తనకు లోబడాలని చెప్పే వ్యక్తి మనకు పిచ్చివారుగా కనబడతాడు. మొదట ఆ బిడ్డ జన్మించాలి. అతనిలో జీవమున్నప్పుడే అతడు ఎదుగుటకు, తన బాధ్యతలు తెలుసుకొనుటకు, విధేయుడుగా జీవించుటకు అవకాశముంటుంది. కనుక మనము మొదట 'తిరిగి జన్మించాలి' (యోహాను 3:3) పరిశుద్ధాత్మ ద్వారా జన్మించాలి (యోహాను 3:6) క్రీస్తుతో బ్రతికించబడాలి (ఎఫెసీ.2:5) క్రీస్తు రక్తము వలన సమీపస్తులం కావాలి (ఎఫెసీ 2:13) అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల పొంది, విమోచన, పాప క్షమాపణ పొందాలి (కొలస్సీ.1:13,14) అప్పుడు మాత్రమే మనము దేవుని స్వరము విని, దేవుని వాక్యమును అనుసరించుటకు క్రీస్తును మాదిరిగా వుంచుకొని జీవించుటకు యోగ్యులమై యుంటాము. ఐగుప్తులోని ఇశ్రాయేలీయులలానే మనము కూడా మనలను రక్షించుకోలేని స్థితిలో వున్నామని జ్ఞాపకం చేసుకుందాము. దేవుడు తన వాక్యము ద్వారా మనలో విశ్వాసము కలిగించుట ద్వారా మనము తిరిగి జన్మించాము (1పేతు. 1:23) 'సత్య వాక్యము వలన మనలను తన సంకల్పము ప్రకారము కనెను' (యాకోబు 1:18) అని యాకోబు చెప్పుచున్నాడు. 'మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే (ఎఫెసీ. 2:8) మరియు 'దేవుని కృపావరము

# ఇది ఒక సవాల్

'కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులుగా చేయుడి' మత్త.28:19. మూడున్నర సంవత్సరాలు ప్రభువుతో నడచిన శిష్యులకు ఇచ్చిన ఒక ఆజ్ఞ. కనుక వాక్యము ప్రకటిస్తున్న దైవ సేవకులందరికి ఈ ఆజ్ఞ వర్తిస్తుంది. 'నశించుచున్న దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు ఈ లోకమునకు వచ్చెను' లూకా 19:10.

ఎక్కడ ఆత్మలు నశించిపోతున్నవో, ఎక్కడ క్రీస్తు ప్రకటించబడటం లేదో, ఎక్కడ ఏ గ్రామమును గూర్చి యేసు చింతిస్తున్నాడో, ఎక్కడ సాతాను రాజ్యం అభివృద్ధి చెందు తుందో అక్కడ దేవుని ఉద్దేశం అమలు చేయాలి. ఆయన ఆజ్ఞలకు, ఆయన మనస్సునకు లోబడి చేసే సేవే నిజమైన సేవ. 'ఎవని మనస్సు నీ మీద ఆనుకొనునో వానిని పూర్ణ శాంతిగలవానిగా కాపాడుదువు' యెష.26:3. 'ఆయన మిమ్ములను గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి' 1పేతు.5:7. 'యెహోవాను బట్టి సంతోషించుము, ఆయన నీ హృదయ వాంఛలను తీర్చును' కీర్త.37:4,5. ఇవి ఆయన అమూల్యమైన వరాలలో కొన్ని మాత్రమే. నీవు నిజంగా క్రీస్తునందు విశ్వాస ముంచితే ఆయన వరాలు పొందుకోటానికి త్వరపడు.

శ్రమ+పోరాటము+విజయము=కిరీటము. నీవు శిష్యుడవైతే ఆయనకు లోబడు. ఆయన ఆశయం నెర వేర్చటానికి ఈ సవాలు నీ కోసమే. ఎన్నో గ్రామాలలో యేసును గురించి తెలియక నశించిపోతున్న వారిని వెదకి రక్షించుటకు లేచిరా. గ్రామాలలో సేవ ఎంతో అవసరము. గ్రామాలు రక్షణ పొందితే పట్టణాలలో మీరు సేవ చేసినట్లే. గ్రామాలలో సేవా భారం కలిగి వున్నాము. ప్రతి గ్రామములో ఒక సేవకుడు ఒక మందిరం అవసరం. మీకు ఆ భారము వుంటే దయచేసి సంప్రదించండి, ఆశీర్వాదాలు పొందుకోండి.

**పాస్టర్ కె. విజయచంద్ర**
09740713381

# హన్నాకృప మెమోరియల్ చర్చ్

## సమర్పించు

# యేసుతో ఐదు అద్భుత పండుగ రోజులు

# యూత్ క్యాంప్

**మే 5 నుండి 9 వరకు**

**మంగళ, బుధ, గురు, శుక్ర, శనివారాలు**

**జాయ్‌ఫుల్ ప్రోగ్రామ్ :**

'చక్కని విశాలమైన ప్రదేశంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతనమైన స్నేహితులతో, మనోహరమైన సంగీతముతో, క్రీస్తుతో ఆనందంగా సాగే ఐదు రోజుల గాస్పెల్ క్యాంప్‌కు యువతీ యువకులకు మా ఆహ్వానం.

**లొకేషన్ :**

గ్రేస్ సిటీ, దవురోళ్ళపల్లి గ్రామం, ఒ.డి.సి. మండలం, కదిరి తాలూకా, అనంతపురం జిల్లా.

(ఒ.డి.సి. సెంటర్ దగ్గరగల కొండకమర్ల నుండి గ్రేస్ సిటికి వ్యాన్ ఏర్పాటు చేయబడింది)

**క్యాంప్ సెటప్ :**

రిజిస్ట్రేషన్ ఫీజు లేదు.

ప్రయాణపు ఖర్చులు ఒక చార్జి ఇవ్వబడును.

ఉచిత భోజన వసతి కలదు.

**మీరు చేయవలసినది :**

క్యాంప్‌కు బైబిలు, పెన్ను, నోట్సు, మీ వ్యక్తిగత వస్తువులు తెచ్చుకోవలెను.

ఇట్లు

**నతనయేల్ ఆర్. కొడవటికంటి**
యు.సి.యల్.ఐ. చర్చి, హిల్‌కాలనీ
ఒంగోలు - 523 001
ఫోన్ : 9908822365

# మహా యజ్ఞమ్



దైవాలకు, స్తుతులు, బలిఅర్పణలు తృప్తి కలిగించే ద్విమార్గాలని వారి అభిప్రాయం కాబట్టి, వేదశాస్త్రాలను పరిశీలిస్తే యజ్ఞమే మోక్షదాయకంగా తెలుపబడింది. 'శ్లో॥ యజ్ఞ శిష్టా శిన? సంతో ముచ్చంన్తే సర్వకిల్భిషైః' – అంటే సమస్త పాపాల నుండి విముక్తుడు కావాలంటే యజ్ఞమే తరుణోపాయం, యజ్ఞం అంటే 'యజతేయజిఓ యజదేవ పూజ సంగతి కరుణదా నేషు' జగదుపకారానికి చేయబడు నది యజ్ఞం. 'యజ్ఞమే యాగం', 'యజుర్వ జనాత్' అని విద్యారణ్యులవారు అన్నారు. అంటే యాగాన్ని నెరవేర్చేది యజుర్వేదమని తాత్పర్యం. యాగ శబ్దానికి కర్మయే అర్ధం. ప్రాయశ్చిత్తార్ధం, ఆర్యులు నరమేధ, గోమేధ, అజామేధ, యశ్వమేధ ఆదియజ్ఞాలాచరించేవారట. పురుషమేధ రహస్యమే క్రీస్తు ప్రభుని సిలువ మరణ పునరుత్థాన రహస్యమని మసన్వయ దృష్టితో పరిశీలిస్తే సుబోధకం అవుతుంది.

మన పాప ప్రక్షాళనం నిమిత్తం క్రీస్తు మృతినొంది, సమాధి చేయబడి మూడవనాడు పునరుత్థానుడయ్యాడు. వందలాది వ్యక్తులకు కనుపించాడు. క్రీస్తే ధర్మశాస్త్రము యొక్క సమాప్తి. యజ్ఞయాగాలను నెరవేర్చు నిజరూపం, క్రీస్తులోనే ఉన్నది. కాబట్టి ప్రజలెవ్వరూ ప్రస్తుతం యజ్ఞ యాగాదులు చేయనవసరం లేదు.

ప్రస్తుతం, దశయాగాలు మాత్రం నిలిచి ఉన్నాయి. బైబిల్లో – విశ్వాసయాగం, స్తుతియాగం, ఈవుల యాగం, ఉపకార ధర్మయాగం, సమర్పణ అనే సజీవయాగం. మను స్మృతిలో – బ్రహ్మయజ్ఞం, దేవయజ్ఞం, పితృయజ్ఞం, మనుష్య యజ్ఞం, భూతయజ్ఞం.

'ప్రజాపతి క్రీస్తు మహాయజ్ఞంలో సమస్త యజ్ఞాలు నెరవేర్చబడ్డాయి. మానవులు ఆ మహాయజ్ఞంలో విశ్వాస ముంచి, పాప క్షమాపణ పొంది పరలోకరాజ్యంలో చేరుట సత్యవేద సమ్మతం. ద్విజులు అంటే దేవుని బిడ్డలు అను దినము ఉపరోగ్దాదశ యాగము లాచరించుచూ ఇహపర సుఖాలను పొంది లోక కళ్యాణం కొరకు పాటుపడాలి. క్రీస్తు యొక్క విశ్వాసులందరూ సజీవ యాగ సమర్పణలుగా కొనసాగాలి'.

యేసుపై ఆరోపించిన ద్రోహచర్య, యేసును చంపిం చిన వారు, యేసు మరణానికి కారణాలు, యేసును ఎలా హింసించారు? యేసు ఆ హింసలను ఎలా సహించాడు? మరణించిన యేసు పునరుత్థానుడయ్యాడా? పునరుత్థానుడైన యేసు ఏం చేస్తున్నాడు? ఏం చేయ బోతున్నాడు? అనే అంశాలను సంక్షిప్తంగా పరిశీలిద్దాం. ఆనాటి, ధర్మశాస్త్రానికి, వ్యతిరేకమైన బోధనలు యేసు ప్రచారం చేశాడన్నారు. సనాతన మతాచారాలకు, భంగకరంగా ఉన్నాడన్నారు. యేసు తానే దైవం అంటూ, దేవదూషణ చేశాడన్నారు. ఒక ప్రధాన మతద్రోహిగా ముద్రవేశారు. అంతేకాదు, యూదావంశంలో జన్మించిన రాజు, తానేనని యూదా ప్రజలను పాలించే రాజాధిరాజు యేసేనని, ఆయన ప్రజలను పెడత్రోవ పట్టిస్తున్నాడని, యేసును రాజద్రోహిగా చిత్రించి, ప్రభుత్వం ఎదుట నిలువబెట్టారు. దైవదూషణ ద్రోహం కంటో రాజద్రోహం మన్నింపరానిదని, మరణశిక్ష విధించాలని తీర్మానించారు. యూదా మతాధికారులు, శాస్త్రులు, పరిసయ్యులు వీరందరూ యేసు వంశజులే. యేసును చంపించిన ప్రధాన ప్రజలు. రాజ్యాధికారులు, నిమిత్తమాత్రులే. యేసుపై యూదామతాచార్యుల అసూయ పూరిత వైషమ్యం ఒక కారణం. మానవ పాపపరిహారార్థం, భగవంతుడు తన స్వకుమారుని మహాయజ్ఞార్పణగా భువికి పంపించడం ప్రధాన కారణం. సిలువ మరణం పొందిన యేసుక్రీస్తు, మూడవనాడు పునరుత్థానుడు కావలసినది. మరో ముఖ్య కారణం. సిలువ మరణం లేకుండా పాప క్షమాపణ అసాధ్యం అనునదే దైవోద్దేశం. యేసు మహాయజ్ఞ విషయంలో పై కారణాలు అనివార్యాలు.

సిలువ మరణశిక్ష, రోమా ప్రభుత్వం విధించే శిక్షల్లో నీచాతి నీచమైనదని పేర్కొనబడింది. చోరులకు, వ్యభి చారులకు, హంతకులకు విధింపబడే శిక్ష అది. అలాంటి సిలువ శిక్షను నిర్దోషియైన యేసునకు విధించారు. మోయలేని పెను సిలువను మోయించారు, కొరడాలతో కొట్టించారు, కాళ్ళతో తన్నించారు, చేతులతో గుద్దించారు, ముఖం మీద ఉమ్మి వేయించారు. సిలువ మ్రానుపై పడుకోబెట్టి రెండు చేతుల్లో, రెండు కాళ్ళలో బలమైన చీలలు కొట్టించారు, ముండ్లకిరీటం అల్లించి తలపై నొక్కించారు, సిలువను నిలువబెట్టి యూదుల రాజా అని హేళన చేయించారు, ప్రక్కలో బల్లెముతో పొడిపించారు, చిరక అనే చేదు ద్రవాన్ని అందించి దాహం తీర్చుకోమన్నారు. ఈ హింసలన్నిటినీ సహించి 'తండ్రీ, నా ఆత్మను నీ చేతికి అప్పగించుకొనుచున్నాన'ని ప్రాణం అర్పించాడు. సర్వ శక్తిమంతుడైన యేసుప్రభువు, ఇంతటి చిత్రహింసను ఎందుకు అనుభవించాలి? ప్రవక్త మాటలు విందాం. 'ప్రభువైన పరాత్పరుని ఆత్మ అభిషేకంతో, నలిగిన హృదయం గలవారిని ఓదార్చి వారిని దృఢపరచుటకు, చెరలో వున్న వారికి విడుదల, బంధితులకు విముక్తిని ప్రకటించు టకు, సర్వేశ్వని హితవత్సరమును, ఆయన ప్రతిదండన దినమును ప్రకటించుటకు, దుఃఖాక్రాంతు లందరిని చేరదీసి ఉల్లాస వస్త్రములు ధరింపజేయుటకు బూడిదకు ప్రతిగా పూదండను, దుఃఖమునకు ప్రతిగా ఆనంద తైలమును, భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతి వస్త్రమును అంద జేయుటకై దైవం, యేసును పంపించినాడని' ప్రవచన వాక్యం ఇది. అంతేకాదు, మనమందరం గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి. మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలగెను. 'మనందరి దోషమును దేవుడు యేసుపై మోపెను. ఆయన తృణీకరింపబడెను. సొంత వారి వలన విసర్జింప బడెను. మనం ఆయనను అలక్ష్యం చేసితిమి. మన అతి క్రమములనుబట్టి, ఆయన గాయపరచబడెను. మన దోష ములనుబట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష యేసుపై బడెను. మన స్వస్థత నిమిత్తం యేసు దెబ్బలు పొందెను. యేసు దౌర్జన్యమునకు గురి అయ్యెను. బాధింప బడుచున్నను నోరు తెరువలేదు. వధకు తేబడిన గొఱ్ఱెపిల్లవలె మౌనముగా ఉండెను అన్యాయపు తీర్పు పొంది కొని పోబడెను. సర్వజనుల అతిక్రమమును బట్టి యేసు మొత్తబడెను. నిశ్చయముగా యేసు ఏ అన్యాయం చేయలేదు.

ఆయన నోట ఏ కపటము లేదు. ఆయన యాగ పశువుగా నలుగ గొట్టబడుట దేవుని నిర్ణయమై ఉండెను. అది దేవునికి ఇష్టమైన ప్రణాళిక, యేసు, తనను తానే అపరాధ పరిహారార్థ బలిగా సమర్పించుకొనెను. దేవుని ఉద్దేశము, యేసు వలన సఫలమయ్యెను. యేసుకు కలిగిన వేదనను చూచి తృప్తినొందెను. 'నీతిమంతుడైన యేసు జనుల దోషములను భరించి, అనేకులను నిర్దోషులుగా చేయును. యేసు ఈ విధముగా సిలువ మరణమునను భవించి తన ప్రాణమును ధారపోసెను. అతిక్రమములు చేయు వారిలో ఎంచబడినను అనేకుల పాపములను భరించుచు, వారి రక్షణ నిమిత్తమై దేవునికి యేసు విజ్ఞాపన చేసెను'. ఈ వాక్యాలన్నీ యెషయా ప్రవక్త వ్రాసిన నగ్న సత్యాలు. అక్షరాలు నెరవేరాయి.

మరణించి, మూడవనాడు పునరుత్థానుడైన యేసు, మహిమ శరీరము కలవాడై శిష్యులకు, ఇంకా అనేకమందికి కనుపించి వారితో కలిసి పనిచేసి నలువది నాళ్ళకు పైగా వారి మధ్య సంచరించి పరలోకారోహణుడయ్యాడు. తండ్రియైన దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడై, అనవరతము, తన విశ్వాసులైన వారి మేలు నిమిత్తమై, వారి క్షమాపణ కొరకై, దేవునికి మొరపెడుతూ ఉన్నాడు. యేసుక్రీస్తు శుభవర్తమైనం లోకంలోని ఆఖరు వ్యక్తికి అందిన వెంటనే మేఘారూఢుడై మరలా, భూమికి అరుదెంచి తన రాజ్య స్థాపన కార్యం కొనసాగిస్తాడు. ఇవన్నీ నిశ్చయమైనవే.

కావున మా దేశస్థులందరూ 'సిలువ మహాయజ్ఞ పర్వంతో సకల మానవాళికి, పరమపవిత్ర రక్షణ మార్గాన్ని సంస్థాపించిన యేసుక్రీస్తును పురుషశ్రీ ప్రజాపతి అని, పురుషోత్తముడని, రక్షణ కర్త, ప్రభువులకే ప్రభువని, విశ్వసించి, ఆయన పరమథంలో పయనించి పునీతులు కావాలని మా ఆకాంక్ష. దేవుడు మిమ్మును దీవించును గాక!

# వెలుగు ఫలములు

**(శ్రీమతి బి. విమలారెడ్డి, హైదరాబాద్)**

"వెలుగు ఫలము సమస్త విధములైన మంచితనము, నీతి, సత్యమను వాటిలో కనబడుచున్నది" - ఎఫెసీ. 5:9.

ప్రభువునందు ప్రియమైన వారలారా, మన ఆధ్యాత్మిక జీవితాల్లో, ఇహలోక జీవితాల్లో కూడా వెలుగు ఉన్నప్పుడు ఈ వెలుగు ఫలము మనకు లభ్యమవుతుంది. ఈ వెలుగు అంటే ఏమిటి? ఆది. 1:17,18లో చూచినపుడు నాలుగవ దినమున దేవుడు వెలుగును సృష్టించినట్లు గమనిస్తున్నాము. కాని మనము ఈ వెలుగును మాట్లాడడము లేదు. ఆదికాండము 1:4లో చూస్తే 'దేవుడు - వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను' అని ఉంది. దేవుడు నాల్గవ దినమున వెలుగు సృష్టించక ముందే ఈ వెలుగును అంటే ఆధ్యాత్మి వెలుగును ఆయన మాట ద్వారా సృష్టించాడు. ఈ మాట, వెలుగు రెండూ యేసుప్రభువే. యేసుప్రభువును 'నిజమైన వెలుగు'గా యోహాను 1:9లోనూ, 1యోహాను 2:8లో 'సత్యమైన వెలుగు'గానూ, యోహాను 8:12లో 'జీవపు వెలుగు'గానూ, మత్తయి 4:13-16లో 'గొప్ప వెలుగు'గాను, 1పేతురు 2:9లో 'ఆశ్చర్యకరమైన వెలుగు'గానూ చూస్తున్నాము. మనమెప్పుడైతే ఈ వెలుగు అంటే యేసుప్రభువును మన హృదయములో కలిగి ఉంటామో అప్పుడు ఈ వెలుగు ఫలములైన మంచితనము, నీతి, సత్యమును మన జీవితాల ద్వారా కనపరచ గలుగుతాము.

మానవాళికంతటికీ వెలుగును చూడాలంటే చాలా ఇష్టము. ఎందుకంటే వెలుతురులోనే జీవముంది మరియు మనము బైబిలు గ్రంథములో 1యోహా. 1:5లో చూచినట్లయితే 'దేవుడు వెలుగైయున్నాడు ఆయనయందు చీకటి ఎంత మాత్రమును లేదు' అని వ్రాయబడియున్నది. ఎఫెసీయులు 5:8లో 'మీరు పూర్వమందు చీకటియై యుంటిరి. ఇప్పుడైతే ప్రభువునందు వెలుగైయున్నారు' అని వ్రాయబడియున్నది. మనము యేసుప్రభువును స్వంత రక్షకుడిగా అంగీకరింపక మునుపు మన జీవితాలు చీకటితో నింపబడియున్నాయి. కాని ఇప్పుడు మనము వెలుగు పిల్లలము. 1పేతురు 2:9లో వ్రాయబడి యున్న ప్రకారము ఆయన మనలను చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి పిలిచియున్నాడు.

ప్రభువు మన ద్వారా తన వెలుగును ప్రకాశింప చేయుట కోసమై తన ఆశ్చర్యకరమైన వెలుగులోనికి మనలను పిలిచియున్నాడు. మన ద్వారా ఆయన మహిమను ప్రజలకు చూపించాలని ఆయన ఆశ. మత్తయి 5:14-16లో ఇలా వ్రాయబడియుంది. 'మీరు లోకమునకు వెలుగై యున్నారు.. కొండమీద నుండు పట్టణము మరుగైయుండ నేరదు. మనుష్యులు దీపము వెలిగినిచి కుంచము క్రింద పెట్టరు కాని అది యింట నుండు వారికందరికి వెలుగిచ్చుటకై దీప స్తంభము మీదనే పెట్టుదురు. మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగును ప్రకాశింప నియ్యుడి'. చివరి వచనములో ఒక ఆదేశాన్ని చూస్తున్నాము. మన ప్రవర్తన ద్వారా క్రైస్తవత్వమును ప్రజలకు చూపించ వచ్చును. మన ప్రభువైన క్రీస్తుయేసు మన జీవితాల ద్వారా మన పనుల ద్వారా ప్రకాశింపబడాలి. యోబు 36:30లో 'ఆయన తన చుట్టు తన మెరుపును వ్యాపింపజేయును' అని వ్రాయబడిఉంది. మనము మన హృదయాల్లో ప్రభువును కలిగి ఉన్నప్పుడు మన చుట్టూ కూడా వెలుగును వ్యాపింప చేయగలము.

ఆ దేవుని వెలుగు ఆత్మపరమైన స్థితిలో ఉన్నప్పుడు విశ్వాసులు ప్రజ్వలించుట మనము బైబిలులో చూడగలము. న్యాయాధిపతులు 5:31లో 'ఆయనను ప్రేమించువారు బలముతో ఉదయించు సూర్యునివలె నుందురు' అని వ్రాయబడి ఉంది. యెషయా 60వ అధ్యాయములో 'నీకు వెలుగు వచ్చియున్నది, లెమ్ము, తేజరిల్లుము, యెహోవా మహిమ నీ మీద ఉదయించెను', 'జనములు నీ వెలుగునకు వచ్చెదరు', 'రాజులు నీ ఉదయకాంతికి వచ్చెదరు' అని ఉంది. పౌలు, బర్నబాలు తమ సందేశములో 'నిన్ను అన్యజనులకు వెలుగుగా ఉంచియున్నాను అని ప్రభువు

మా కాజ్ఞాపించెననిరి'. జీవ వాక్యమును చేత పట్టుకొని ప్రచారమునకు వెళ్ళినపుడు మీరు జ్యోతులవలె కనబడుచున్నారని పౌలు ఫిలిప్పీయులకు చెప్పి ఉంటున్నాడు.

క్రీస్తు లోకమునకు వెలుగైయున్నాడు. 'చీకటిలోను మరణచ్ఛాయలోను కూర్చుండు వారికి వెలుగిచ్చుటకై' తన మహా వాత్సల్యమును బట్టి ఆ పరమ దేవుడు యేసు ప్రభువును ఈ లోకమునకు పంపియున్నాడు. ఆయనలోని జీవము మనుష్యులకు వెలుగైయున్నది.

క్రీస్తు ప్రభువు అనే ఈ వెలుగులో నడిచేవారికి దేవుడు కొన్ని వాగ్దానాలు ఇచ్చి యున్నాడు. యోబు 22:28, కీర్తన 97:11లో లోబడు వారికి 'నీవు దేనినైన యోచన చేయగా అది నీకు స్థిరపరచబడును' అనియు 'నీతిమంతుల కొరకు ఆనందము విత్తబడి యున్నది' అని వాగ్దానములున్నవి. 'యథార్థవంతులకు చీకటిలో వెలుగు పుట్టును' అని కీర్తనలు 112:4లోనూ, దానగుణము గలవారి వెలుగు వేకువ చుక్కవలె ఉదయించి వారికి స్వస్థత శీఘ్రముగా లభించును' అని యెషయా 58:8వ వచనములో వ్రాయబడి ఉంది. యోహాను 8:12వ వచనములో యేసుప్రభువు ఇలా చెప్తున్నాడు, 'నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించు వాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగియుండును'. ఇంత ఖచ్చితమైన వెలుగునిచ్చే పరిశుద్ధ జీవితము జీవించాలి. అప్పుడే ఆ వెలుగైన యేసుప్రభువు మనలో ఉంటాడు.

ఈ వెలుగులో ఉండే విశ్వాసులకు కొన్ని విధులు కూడా బైబిలు బోధిస్తుంది. మొదటిది నిత్య ఆరాధన. మనము దివారాత్రములు ఆయనను ధ్యానిస్తూ ఆరాధిస్తూ ఉండాలి; ఎల్లవేళలా దేవుని క్రియలు మనము చేయుచుండ వలెను; నిరంతరమూ ఇహలోక సంబంధమైన దురాత్మలతో పోరాటము చేస్తూ ఉండాలి; వెలుగు ఫలము సమస్త విధములైన మంచితనము, నీతి, సత్యమను వాటిలో కనబడు చున్నది గనుక వెలుగు సంబంధులవలె నడచుకోవాలి. ఈ లోకములో జనుల మధ్య జీవ వాక్యమును బోధిస్తూ సాక్షులముగా నిలవాలి. ఇలాంటి జీవితము జీవిస్తూ ప్రభువు రెండవ రాకడ కొరకు మనలను మనము సిద్ధపరచుకొని ఇతరులను సిద్ధపరచుటలో సహకరించాలి.

2కొరింథి. 5:17లో 'కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి. పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను' అని వ్రాయబడి ఉంది. మనము క్రొత్త మనుష్యులమైనప్పుడు మనము ఆత్మలో ఉజ్జీవింపబడి దేవుని స్వరూపములోకి మార్చబడతాము. యేసుప్రభువులో ఉన్న ప్రజలకు క్రొత్త ఆకాశము, క్రొత్త భూమి ఏర్పరచబడుతుంది. దేవుడు ఒక క్రొత్త ప్రపంచాన్ని సృష్టిస్తాడు. 'ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను చంద్రుడైనను దానికక్కరలేదు. దేవుని మహిమయే దానిలో ప్రకాశించుచున్నది. గొఱ్ఱెపిల్లయే (యేసుప్రభువు) దానికి దీపము. జనములు దాని వెలుగునందు సంచరింతురు. భూరాజులు తమ మహిమను దానిలోనికి తీసికొని వత్తురు'. (ప్రకటన 21:23). మనమందరి (ఈ పట్టణ) వాసులము కావాలనే గమ్యంతో జీవించాలని మీ అందరినీ కోరుచున్నారు. అలాంటి శక్తి, గమ్యం మీకు ఇవ్వాలని దేవుని ప్రార్థిస్తూ ముగిస్తున్నాను. ఆమేన్.

**- బి. విమలారెడ్డి, హైదరాబాద్**



## ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్స్ట్) పరిచర్య

**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్స్ట్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో 9908822365 నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభి లాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.



# మదర్ తెరీసా



క్రీస్తుశకం 1204 సంవత్సరము ఇప్పటికి 805 సంవత్సరముల క్రితం ఇటలీలోని అస్సిసీ అనే పట్టణంలో జరిగిన సంఘటన మనందరము తెలుసుకొనుటకు దేవుని కృపయై యున్నది. సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ ఆస్సీస్ (1182–1226) జీవిత చరిత్రను మదర్ తెరీసా తన పన్నెండు ఏళ్ళ ప్రాయంలో చదివి ఎంతో ఉత్తేజపరచబడినది. మదర్ తెరీసా తన జీవితంలో సెయింట్ ఫ్రాన్సీస్‌ను మాదిరిగా మార్గదర్శ కంగా తీసుకున్నారు. 1182వ సంగరం తండ్రి శరీర సంబంధ సుఖభోగాలు కల్పిస్తే తల్లి దేవుని యెడల ఆత్మసంబంధమైన విశ్వాసమును కలిగించింది. 1202 సంగలో ఫ్రాన్సిస్ తన 19వ యేట యుద్ధంలో పాల్గొని బంధీగా చెరపట్టబడిన ఒక సంవత్సరము తరువాత జబ్బుపడి విడుదల పొంది అస్సీసీ పట్టణానికి తిరిగి వచ్చాడు. జబ్బు నుండి స్వస్థతపడి మరి యొకసారి యుద్ధంలో పాల్గొనటానికి వెళ్తూ మరొకసారి మార్గంలో జబ్బుపడ్డాడు. రాత్రి సమయంలో ప్రభువు స్వరము విన్నాడు. 'ప్రభువా, నన్నేమి చేయమంటావ'ని అడిగాడు. ఆ స్వరము 'ఇంటికి వెళ్ళు నీవేమి చేయవలెనో బోధించెదను' అని చెప్పినప్పుడు తన ఖరీదైన యుద్ధపరికరములను ఒక పేద సైనికునికి ఇచ్చి అస్సీసికి తిరిగి వచ్చాడు. పేదలైన నిర్భాగ్యుల పట్ల దయకలిగి వారి సేవ మొదలుపెట్టాడు. 1206లో 24 సంగల వయస్సులో సెయింట్ డొమియన్ చర్చీలో సిలువ ముందు ప్రార్థిస్తుండగా మరియొకసారి దేవుని స్వరము మాట్లాడి 'ఫ్రాన్సిస్, నా యిల్లు పడిపోయి పాడైపోవు చున్నది. నీవు బాగుచెయ్యి' అన్నప్పుడు వెంటనే ఆ పనిలో నిమగ్నమయ్యాడు. తండ్రికి ఇవన్నీ నచ్చక అతన్ని ఇంట్లో నిర్బంధించినను సరికానందున బిషప్ ఎదుట తన కుమారుని విడనాడుచున్నట్లు ప్రకటించినప్పుడు ఫ్రాన్సిస్ కూడా తన కుమారత్వమును వదలుకొని తన తండ్రి డబ్బును, తన శరీముపై బట్టలను తండ్రికి ఇచ్చివేసి సెయింట్ డొమియన్ చర్చి గురువు వద్ద నివసించు చుండినాడు. సువార్త యెడల పిచ్చి పట్టినవాడై ప్రభువు సేవలో పరమతండ్రి చిత్తానుసారము తాను అతి సాత్వీకునిగా ఉండగోరినట్లు తీర్మానించుకొనినాడు.

ఫ్రాన్సిస్ చిన్నతనములో కుష్ఠు వ్యాధిగ్రస్తుల గురించి విన్నాడు. కుష్ఠురోగమనునది శాపమనేవారు. జనుల మధ్యకు వస్తే ఆ వ్యాధి వేరొకరికి అంటుతుందని భయభ్రాంతులతో నుండెడివారు. ప్రపంచంలోని బంగారమంతా ఇస్తామన్నా ఒక కుష్ఠు వాడిని తాకడానికి కూడా ఇష్టపడని రోజులివి. కాని ఒకానొక రోజు 1204లో ఫ్రాన్సిస్‌కు ఒక కుష్ఠురోగి ఎదురవుట తారసపడింది. వెనక్కి తిరిగి పారిపోదామని పించింది. కాని సాండియానో సిలువ పారిపోకుండా నిరోధించింది. ఆ కుష్ఠురోగి చింపి గుడ్డలు వేసుకొని నెమ్మదిగా వస్తూ బ్యాండేజి కట్టిన చేతులను అడ్డుగా పెట్టుకొని విచారంతో కూడిన నమ్రతతో తీయని చూపు చూస్తూ తన వద్దకు రావద్దని అంటున్నాడు. అప్పుడు ఫ్రాన్సిస్‌కు సాండియానో చర్చిలోని సిలువ గుర్తుకు వచ్చింది. ఆ సిలువపై యేసయ్య కళ్ళే కుష్ఠురోగలో ఉండి తనను చూస్తున్నట్లు అనిపించింది. అప్పుడు ఫ్రాన్సిస్‌ను ఏమి అధిగమించిందో తెలియదు కాని ఒక్క గంతు వేసి కుష్ఠురోగిని వాటేసుకొని వాని నోటిపై ముద్దు పెట్టుకున్నాడు. ఇద్దరూ ఒకరిని చూసి ఇంకొకరు ఏడుస్తూ సంతోషానందాలతో గడిపారు. ఫ్రాన్సిస్ జేబుల్లో ఉన్నదంతా తీసి ఆ కుష్ఠురోగికి ఇచ్చివేశాడు. కుష్ఠురోగి ద్వారా తాను చవిచూసి అనుభవించిన ఆనందంతో పోలిస్తే తను ఇచ్చింది ఏమీ లేనట్లే అనుకున్నాడు. దేవుడు ప్రేమించిన పేదరికాన్ని తాను ప్రేమిస్తున్నట్లు తెలిసింది.

కన్నీటిలో కడగబడిన ముత్యముల వంటి కళ్ళు, వాటిలో దాగి గుప్తమైయున్న మర్మము చాలా మందికి తెలియదు. ఇప్పటి వరకు ఫ్రాన్సిస్ ఉద్దేశములో పేదరికము భూమి యొక్క ఒక శాపము, ఒక గందరగోళ పరిస్థితిలో మన వాళ్ళ వ్యధకు కారకమైనది. సృష్టిలోని భయంకరమైన తప్పిదము, దేవుడు మరచిన ఒక భాగము. కాని ఇప్పుడు వేరొక విధంగా బోధపడింది. శాపము పేదరికంలో లేదుగాని ఐశ్వర్య మందున్నది. శాపము అధికారములో ఉండి హృదయాన్ని విషముతో నింపు చున్నది. పేదరికమనేది సృష్టి తప్పిదము కాదుగాని అది సృష్టిలోని ఆఖరి పుట అయివున్నది. పేదరిక మనునది బహు ముఖ్యమైన రహస్యమును స్త్రీ పురుషుల ముందుంచి వారు దేవుని వెదకినప్పుడు తాను సర్వజ్ఞానము కలిగిన సర్వోన్నత సర్వాధికారిగా ప్రత్యక్షపరచుకుంటాడు. అది దేవునికి మనపై ఉన్న మరపు కాదుగాని మనపై ఆయనకున్న

నిజమైన ప్రేమ. మన అంతరంగ లోతుల్లో దాగియుండిన నిజమైన ప్రేమ, నగ్నమైన విశ్వాసాలను ప్రభువు త్రవ్వి తీసుకొనుటకు ఉపయోగించే సాధనమే పేదరికము. మనుష్యుల గొంతు పట్టుకొని వారు పుట్టిన దినాన్ని శపించేది కాదు గాని, తల్లి గర్భమై వుండి ఆయన రాజ్యానికి పుట్టక నిచ్చేదిగా పేదరికం వుంది. పేదరికమనేది దేవుడు నివసించే ప్రదేశమైయున్నది. నిజమైన ప్రేమకు పాఠశాల పేదరికము. పేదరికము కరుణను దేవుని వద్దనుండి పొందే గొప్ప శక్తి మరియు ఆయనను ఎదుర్కొనే సులువైన మార్గము ఈ లోకాన్ని దాటే ఖచ్చితమైన దారి. ఫ్రాన్సిస్‌గారు తనలోనున్న భయాన్ని పోగొట్టుకొని నిజమైన విడుదలను పొందినట్లు అనుభవ పూర్వకముగా. చూశారా, సెయింట్ ఫ్రాన్సిస్‌గారి జీవితా నుభవం మదర్ తెరీసాకు ఎలా ప్రేరణనిచ్చిందో.

ఈ నేపథ్యంలో 1957వ సంవత్సరములో ఐదుగురు కుష్ఠ రోగస్తులు మదర్ హౌస్ ముందు నిలుచున్నారు. లోక దూషణను అనుభవించిన ప్రభువు అభ్యర్ధన తన ముందుకు వచ్చినట్లు మదర్ తెలుసుకున్నారు. ప్రపంచములో ఒక కోటి ఇరవై లక్షలమంది కుష్ఠ వ్యాధిగ్రస్తులుంటే, భారతదేశంలో మూడవ వంతైన నలభై లక్షల మంది ఉన్నారు. కొందరి అంచనాల ప్రకారం కలకత్తాలోనే ముప్పైవేల మంది కుష్ఠ రోగులున్నట్లు లెక్కవేయబడింది. బైబిలు కాలము నుండి ఫ్రాన్సిస్ కాలము వరకు ప్రపంచమంతా వున్న కుష్ఠ వ్యాధి 18వ శతాబ్దానికి యూరప్, ఉత్తర అమెరికాల్లో నిర్మూలించ బడింది. పేద ఆఫ్రికా, ఆసియా దేశాల్లో మాత్రం తిష్ట వేసుకుని నివాసముంటుంది.

కుష్ఠ వ్యాధి సోకిన వారి నాడీ మండలం దెబ్బతిని ఆ ప్రాంతంలో స్పర్శ జ్ఞానం పోతుంది. అవయవాలకు దెబ్బ తగిలినను స్పర్శ వుండదు. నరాలు దెబ్బతినడంతో కాళ్ళు, చేతులు, ముక్కు కొరుక్కుపోయి ఆకారం లేకుండా అవుతాయి. అసలే పేదరికం. అందునా కుష్ఠువ్యాధి. ప్రజల్లో విముఖత. వీరికి వైద్య సహాయం ఉండటం చాలా కష్టమైనదిగా ఉండి రోజురోజుకు వారి జీవితం దుర్భర మవుతుంది. ఈ దుర్భర జీవితాల్లో వెలుగు నింపాలని మదర్ తెరీసా నిశ్చయించు కున్నారు. దేవుని శాపానికి గురైన వారు మాత్రమే ఈ వ్యాధికి గురి కాబడతారని మొదటి నుండి వున్న నానుడి. జాగ్రత్తలు తీసుకోకుంటే కుష్ఠ వ్యాధి ఇతరులకు సోకుతుంది. అందుకే వారికి జనజీవనానికి దూరంగా ఉంచాలని ప్రజలు కోరుకుంటారు. కుష్ఠ వ్యాధిగ్రస్తులు పనిచేయడానికి వీలులేదు గనుక వారికి డబ్బు వుండదు. అడుక్కుతినే పరిస్థితికి దారితీస్తుంది. వారి శారీరక దుస్థితే కాక మానసిక వ్యధ, ఒంటరితనం వారిని మరీ కృంగదీస్తుంది. ఈ పరిస్థితిలో వారికి చికిత్స సదుపాయంతో పాటు, వాళ్ళు కూడా మానవులే దేవుని స్వరూపములో ఉన్నవారు, దేవుని దృష్టికి విలువైన వారు అనే ఆలోచన వారికి కలిగించాలి. ఈ కుష్ఠురోగస్తులు చాలా అందమైన ప్రజలని మదర్ తెరీసా భావన. వారికి కుష్ఠ వ్యాధి వచ్చిందంటే అది దేవుని కానుకైయున్నది. దాని ద్వారా వారు దేవునికి దగ్గరయ్యే సులువైన మార్గము. కనుక ఈ కుష్ఠ రోగులకు దగ్గరగా తాను, తన సిస్టర్స్, బ్రదర్స్ వెళ్ళి, వారిలో వున్న అనుమానము, హృదయములో వున్న నొప్పిని తొలగించాలి. వారిలో ఆత్మస్థైర్యము, సంతోషాన్ని, బలాన్ని నింపాలని మదర్ తెరీసా ఆశించారు. వారికి భోజన, చికిత్స సదుపాయము చేయాలని నిశ్చయించారు.

కుష్ఠ అనేది ఇతర జబ్బులవలె ఇది కూడా ఒక వ్యాధే. దేవుడు ఈ వ్యాధి ద్వారా వారిని దగ్గరకు చేర్చుకొనుటకై ఉద్దేశించినాడు. అందుకే వీరు మరి ఎక్కువగా దేవుని ప్రార్థించి ఆయనకు సమీపస్తులుగా ఉండటానికి అవకాశంగా తీసుకోవాలి. దేవునిలో విశ్వాసము ఉంచి ధైర్యంగా ఆయన్ని చేరుకోవాలి.

మదర్ తెరీసా ఒక ఇంటిని అద్దెకు తీసుకొని ఈ కుష్ఠ వ్యాధిగ్రస్తులను ఉంచాలని ప్రయత్నించారు. కాని ఇరుగు పొరుగు వారు భయపడి ఒప్పుకోలేదు. చాలా ప్రతిఘటన ఎదురైంది. మదర్ తెరీసా వీరి కొరకు ఒక ప్రత్యేకమైన వసతిని నిర్మించాలని తలంచారు. 1956లో మదర్ తెరీసాకు ఒక వ్యాన్ బహుమానముగా ఇవ్వబడింది. ఈ వ్యానును గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు మొబైల్ క్లినిక్‌గా ఉపయోగిస్తున్నారు. ఈ వ్యానును కుష్ఠ రోగులుండే ప్రదేశాలకు పంపి వారికి చికిత్స ఇవ్వడానికి నిర్ణయించారు. 1957 సెప్టెంబరులో మొబైల్ లెప్రసీ క్లినిక్‌ను ఆర్చిబిషప్ పెరియర్‌గారితో ప్రారంభోత్సవము గావించబడింది. హౌరా, తిల్‌జాల, ధపా, మోతేజిల్ ప్రాంతాల్లో ప్రతివారం ఈ మొబైల్ వ్యాన్ వెళ్ళేది. ఒక డాక్టర్, ముగ్గురు సిస్టర్స్ వెళ్ళి చికిత్స చేస్తుండేవారు. ఈ మొబైల్ వ్యాన్ నిండా మందులు, భోజనం పెట్టుకొని వెళ్ళేవారు. ఒక సంవత్సరం లోనే ఇంకా నాలుగు ప్రదేశాలకు ఈ మొబైల్ లెప్రసీ క్లినిక్ సేవలు విస్తరించబడ్డాయి.

పెద్ద కథ

# విశ్వాసంలో ఓ మెట్టు

43

కలకత్తాలో మారిస్‌సెరిల్లో మీటింగులు జరిగిన అయిదు రోజుల తర్వాత మరలా రిజర్వేషన్‌లో తిరుగు ప్రయాణ మయ్యారు. కాని కావలి నుండి వచ్చిన ఒక వయస్సు మళ్ళిన వ్యక్తికి రిజర్వేషన్ దొరకనందున సామ్యేలు తన బెర్తు ఆయనకు ఇచ్చి తను క్రొత్త స్నేహితులకు దూరంగా జనరల్ కంపార్టు మెంటులో ప్రయాణం చేశాడు. తెనాలిలో ప్రభుదాసుగారు, సాల్మన్‌రాజుగారు ఆగిపోయారు. కాని వారితో సామ్యేలు స్నేహం కొనసాగుతూనే ఉంది.

1976లో ఒంగోలులో భారతి ప్రింటింగ్ ప్రెస్ నడిపిస్తున్న సామ్యేలు వద్దకు ఒంగోలు శర్మా కాలేజిలో తనతో పాటు బి.ఏ. చదివిన స్నేహితుడు ఓడరేవు కోటేశ్వరరావు వచ్చాడు. ప్రకాశంజిల్లా సంతమాగులూరు రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మాస్టర్‌గా పనిచేస్తున్నట్లు చెప్పాడు. తర్వాత కొన్ని నెలలకు ఆ స్టేషన్‌లో చిన్న ప్రమాదం జరిగినట్లు పేపరులో చదివి కోటేశ్వరరావును పరామర్శించ టానికి బయలుదేరాడు సామ్యేలు. అడ్డరోడ్డులో బస్ దిగి మూడు మైళ్ళు నడచి సంతమాగులూరు రైల్వేస్టేషన్ చేరాడు. సాయంకాలం ఏడు గంటలయింది. ఆ రైల్వేస్టేషన్ వద్ద రైల్వేక్వార్టర్స్ తప్పతే మరెవరూ నివశించటం లేదు. రైలు ప్రమాదం సంభవించిన కారణంగా తాత్కాలికంగా ఉద్యోగంలో లేని కోటేశ్వరరావు చాల కృంగిపోయి ఉండటం గమనించి తెల్లవారు జామున ఒంగోలు ప్రయాణమైనపుడు 'కోటీ, నేను నీకు మంచి స్నేహితుడినేనా?' అని అడిగాడు సామ్యేలు. 'నీవంటి మంచి స్నేహితుడు కాక మరి నన్ను పరామర్శించ టానికి ఎవరు వచ్చారు?' అన్నాడు. 'అయితే నాకంటే మంచి స్నేహితుని నీకు పరిచయం చేయమంటావా?' అన్నాడు సామ్యేలు. 'నాకు తెలియని స్నేహితులు నీకెవరున్నారు? ఎక్కడున్నార్రా?' అని అడిగాడు కోటి. 'యేసుక్రీస్తును అందరు దేవుడు అంటారు అది నిజమే. అయినా దేవుళ్ళు చాలామంది ఉన్నారు. ఎవరైనా ఇప్పుడు ఈ లోకంలో నాకు సహాయపడే వాడే నాకు దేవుడు. యేసు నాకు సహాయపడ్డాడు, సహాయ పడుతున్నాడు. నువ్వు కూడా ఆయనతో స్నేహం చెయ్యాలని నా కోరిక' అన్నాడు సామ్యేలు.

'అదెట్లారా! ఆయన ఇప్పుడు మనిషి కాదు గదా!' అన్నాడు కోటి. వెంటనే సామ్యేలు తన సంచిలో నుండి క్రొత్తనిబంధన తీసి 'ఇందులో ఉన్న మొదటి నాలుగు పుస్తకాలు, వాటిలో ఆయన ఈ లోకంలో ఉన్నప్పుడు మాట్లాడిన మాటలు ఉన్నాయి. అవి చదువుతుంటే ఆయనే నీ ప్రక్కన ఉండి నీతో మాట్లాడినట్లుగా నీకు భావన కలుగుతుంది, ప్రయత్నించు' అని ఒంగోలు వచ్చాడు. సామ్యేలు సువార్తికుడు కాదు గాని అప్పటి నడిపింపు అది.

తర్వాత మూడు నెలలు ఆగి మరలా కోటేశ్వరరావు దగ్గరికి వెళ్ళాడు. అప్పుడు కూడా రాత్రి ఎనిమిది గంటలు అయింది. తాత్కాలికంగా ఉద్యోంలో లేని కోటేశ్వరరావు తనకు తెలిసిన వైద్యము చేస్తూ జీవిస్తున్నాడు. సామ్యేలు సంతమాగు లూరు రైల్వేస్టేషన్ చేరేటప్పటికి కోటి చాలా హడావిడిగా ఉన్నాడు.

'సంగతి ఏమిటి?' అని అడిగాడు సామ్యేలు. 'ఒక గంట క్రితం ఒక కాన్పు కేసును నా వద్దకు తీసుకొని వచ్చారు. ఇప్పుడు ఈ ఊరు నుండి ఇటు కాని అటు కాని వెళ్ళే రైళ్ళు లేవు. చాలా కష్టమైన కేసు అపాయకరమైన స్థితి' అన్నాడు. వాడి భార్య రాజీ కూడా ప్రక్కనే ఉండి 'మీరు లోపలికి వెళ్ళి ప్రార్ధించండి' అంది. సామ్యేలు లోపలికి వెళ్ళాడు. ప్రసవించ డానికి సిద్ధంగా ఉన్న స్త్రీని అంతకు ముందెన్నడు చూడని సామ్యేలు భయపడి బయటకు వచ్చాడు. సామ్యేలు ప్రోత్సహించి 'లోపలికి వెళ్ళి ప్రార్ధన చెయ్యండి' అంది కోటేశ్వరరావు భార్య రాజి. తల అటువైపు త్రిప్పకుండా లోపలికి వెళ్ళి ఆ స్త్రీ పరుండి వున్న మంచము వద్ద మోకరించి ప్రార్ధించి బయటకు వచ్చాడు సామ్యేలు. వెంటనే ఆమె ప్రసవించింది.

కోటేశ్వరరావు లోపలికి వెళ్ళి కొంచెంసేపు ఆగి బయటకు వచ్చి సామ్యేలును కౌగలించుకొని 'నువ్వు చెప్పిన స్నేహితుని నీ వెంటబెట్టుకొని వచ్చావురా. ఈ నెల రోజులు నువ్వు ఇచ్చిన పుస్తకం చదువుతూ మనసు నెమ్మదిగా ఉన్నాను' అన్నాడు.

అది మొదలు ఆ యింట్లో ప్రార్ధనలు ప్రారంభ

మయ్యాయి. కోటేశ్వరరావు ఆరువేల నియోగి బ్రాహ్మణుడు. తండ్రి మరణించాడు. తల్లి వృద్ధురాలు. ఉదయాన్నే మడి కట్టుకొని తులసి పూజకు బయలు వెళ్ళేటప్పుడు కాని, మరెప్పుడైనా సామ్యేలు ఎదురు వస్తాడేమో, మడి భంగమైపో తుందని భయపడేది. సామ్యేలు కూడా జాగ్రత్తగా ఉండేవాడు.

1978లో పుష్ప మరణించిన తర్వాత మొత్తం కాపురం సంతమాగులూరుకు తరలించాడు సామ్యేలు. సాయంకాలం ఏడు గంటలకు రేడియోలో ఆరార్కే మూర్తిగారి ప్రసంగం వినటానికి కోటేశ్వరరావు కుటుంబం కూడ ప్రార్థనలో కూర్చునే వారు. కాని కోటి అమ్మ లలితమ్మగారు ప్రార్థనకి వచ్చేవారు కారు. దూరంగా మౌనంగా కూర్చునే వారు. ఆరు నెలల తర్వాత ఆమె క్రొత్త నిబంధన చదవటం చూశాడు సామ్యేలు. ఆమె పూజ మానేసింది.

సామ్యేలు కాపురం మరలా ఒంగోలుకు మారిన తర్వాత ఆరునెలలకు దొనకొండ వెళ్ళాడు. కోటేశ్వరరావుకు మరలా రైల్వేలో ఉద్యోగం వచ్చి దొనకొండ బదిలీ అయ్యాడు. సామ్యేలు ఇంట్లోకి వెళ్ళగానే లలితమ్మ చాలా ప్రేమగా 'ఏరా సామ్యేలు బాగున్నావా?' అని అడిగి ఆమె చదువుతున్న బైబిలు తెచ్చి ఆమె సందేహాలన్నీ వ్రాసి వున్న కాగితం సామ్యేలుకి ఇచ్చింది. ఆమె సందేహా లన్నిటికీ సమాధానాలు చెప్పి 'అమ్మా, మీ కొరకు నేను ప్రతి నెల ఇక్కడికి వస్తాను. ఇలానే మీ సందేహాలు వ్రాసి ఉంచండి' అన్నాడు సామ్యేలు.

1981లో సామ్యేలుకు మెడికల్ డిపార్టుమెంటులో ఉద్యోగం రావడంవల్ల 'కంభం'లో కాపురం పెట్టినప్పుడు దొనకొండ దగ్గర్లో ఉన్నందున తరచుగా దొనకొండ వెళ్ళి లలితమ్మగారిని పరామర్శించేవాడు.

'ఒరే సామ్యేలూ, బాప్తిస్మము తీసుకోకపోతే నరకానికి పోతారంట గదరా!' అంది ఇంట్లో అడుగుపెడుతున్న సామ్యేలును చూసి. 'ఎవరన్నారమ్మా?' అని అడిగాడు సామ్యేలు.

'ఎవరో పాస్టరుగారు అన్నాడు. అంతేకాదు చాలామంది పాస్టర్లు వచ్చి మా సంఘానికి రండి అంటే మా సంఘానికి రండి అంటున్నారు. ఏ సంఘానికి వెళ్ళేది. నువ్వు వచ్చిన తర్వాత చెప్తాను అని వారితో అన్నాను' అంది లలితమ్మ. 'నిన్ను నరకానికి వెళ్తావని చెప్పిన పాస్టరుతో నా కంటే ముందు నువ్వే వెళ్తావని నేను చెప్పానని చెప్పమ్మా' అన్నాడు సామ్యేలు. 'అదేంట్రా' అంది లలితమ్మ.

'అమ్మా నేను నీకు ఏనాడు క్రైస్తవ మతాన్ని గురించి కాని, చర్చీలను గురించి కాని, బాప్తిస్మము గురించి కాని చెప్పలేదు. నేను ఇతరులకు యేసును గురించి చెప్తుంటే నువ్వు విని మొదట తులసి పూజ మానేశావు. కొన్ని నెలలకు విగ్రహారాధన మానేసి బొమ్మలు తీసేశావు. తర్వాత నీవే బైబిలు సంపాదించుకొని చదవటం మొదలుపెట్టావు. ఇదంతా యేసుప్రభువు నేరుగా నీతో చేయిస్తున్నాడు. బాప్తిస్మము అవసరం అయితే ఆయనే నిన్ను తీసుకొని వెళ్ళి బాప్తిస్మం ఇస్తాడు. కనుక నీ ఇంటికి వచ్చే సువార్తికులు చెప్పినట్లల్లా నీవు నడవాల్సిన పనిలేదు' అని అన్నాడు సామ్యేలు.

1984 డిసెంబరు నెల చివరిలో కనిగిరి నుండి దొనకొండ ఉదయం ఏడు గంటలకు వచ్చిన సామ్యేలు స్వరం వినగానే 'సామ్యేలు, సామ్యేలు' అంటూ చాలా సంతోషంగా పరుగెత్తినట్లు వస్తున్న లలితమ్మగారిని చూసి 'అమ్మా పడిపోతావు చిన్నగా రా' అని అరిశాడు సామ్యేలు.

'ఒరే, నేను బాప్తిస్మము తీసుకున్నానురా' అంది. 'ఎలా తీసుకున్నావమ్మా' అన్నాడు సామ్యేలు. 'ఇక్కడ కొంతమంది విశ్వాసులు హైదరాబాద్‌కి హెబ్రోనులో మీటింగులకు వెళ్తుంటే కోటు నన్ను పంపించాడు. మీటింగులు చివరలో బాప్తిస్మాలు ఇస్తున్నారని తెలిసి, నాకు చాలా ఆవేశం వచ్చింది. బాప్తిస్మం తీసుకోవాలని నా హృదయం ఆరాటపడింది. వెంటనే బాప్తిస్మం తీసుకున్నాను. నా జీవితం ఇప్పటికి యేసులో పరిపూర్ణ మయ్యింది నాయనా' అంది.

'కాబట్టి అమ్మా, ప్రభువు నిన్ను ఎన్నుకున్నాడు. ఆయన నిన్ను నడిపిస్తున్నాడు. మనుష్యులతో పని ఏమిటి?' అన్నాడు సామ్యేలు. తర్వాత సంవత్సరానికి ఆమె సంపూర్ణమైన నెమ్మదిలో ప్రభువు చెంత చేరింది. కోటేశ్వరరావును నరసరావుపేట బదిలీ చేశారు. 1993 ఫిబ్రవరి 2,3,4 తేదీలలో కోటేశ్వరరావు స్థానిక సంఘకాపరి ఫ్రాన్సిస్‌గారితో కలసి నరసరావుపేట మున్సిపల్ హైస్కూల్లో సువార్త సభలు ఏర్పాటు చేసి ముఖ్య ప్రసంగికునిగా ఆచార్య ఆరార్కే మూర్తిగారిని ఆఖరి ప్రసంగికునిగా సామ్యేలును ఏర్పాటు చేసి వాల్‌పోస్టర్లు ముద్రించి, కొన్ని ఒంగోలు పంపించాడు.

క్విజ్

# ఏప్రిల్ నెల ప్రశ్న? 53

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచుటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**1. 2రాజులు 7:31లో రాజు ఎలీషాను చంపవలెనని ఎందుకు తీర్మానించుకున్నాడు?**

**2. ఇశ్రాయేలు రాజులలో అధికులు నెబాతు కుమారుడైన యెరోబాామువలె పాపము చేసి శిక్షార్హులైనారని పలుమార్లు 2రాజులులో చదివి యుంటారు. అలాగే యూదా రాజులలో అత్యధికంగా ద్రోహము చేసింది ఎవరు?**

**(రెండవ రాజులు గ్రంథము నుండి)**

**జవాబులు వ్రాసిన వారు :**
**శ్రీమతి బత్తుల ఆనీమేరి, హైదరాబాదు**
**శ్రీమతి సంపూర్ణ సాల్మన్‌రాజు, నర్సరావుపేట**
**శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ దానియేలు, నర్సరావుపేట**
**కుమారి తాతపూడి ప్రవీణ, చెన్నై**

**మార్చి నెల ప్రశ్నలకు జవాబులు :**

**జవాబు:**

1. ఓబద్యా ద్వారా కాని అనేకులైన రహస్య విశ్వాసుల ద్వారా ఏలియా సమస్తము తెలిసిన వాడై యుండెను

2. ఎ) గుఱ్ఱములను విస్తారముగా సంపాదించు కొనుటకు ఇశ్రాయేలు రాజు ఐగుప్తునకు జనులను పంపకూడదు

   బి) తన హృదయము దేవుని మీద నుండి తొలగి పోకుండునట్లు అనేక స్త్రీలను వివాహము చేసికొన కూడదు

   సి) వెండి బంగారములన్తుడు అతడు తన కొరకు బహుగా విస్తరింప జేసికొనకూడదు.

ఇశ్రాయేలు రాజుగా ఉండిన వానికి మోషే ద్వితీ.17:14 నుండి 22 వనచనములలో చెప్పబడిన ఆజ్ఞలన్నిటిని సొలొమోను మీరి యున్నాడు.

**ఈ నెల పోషకులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| కుమారు సరోజిని దానం | యు.ఎస్.ఎ. | 3500 | శ్రీ జె.యన్.జె.రాజు | మచిలీపట్నం | 300 |
| శ్రీమతి తారా చంద్ర | యు.ఎస్.ఎ. | 1000 | శ్రీమతి రాజకుమారి | నెల్లూరు | 300 |
| డా॥ పి. హుస్సేనయ్య | బెస్తవారిపేట | 1000 | శ్రీ జె. పాల్‌విక్టర్ | హైదరాబాద్ | 300 |
| రెవ. కె.ఆర్. రత్నకుమారి | ఒంగోలు | 1000 | శ్రీమతి కూచిపూడి సౌభాగ్యమ్మ | ఒంగోలు | 200 |
| శ్రీమతి కమలమ్మ | పులివెందుల | 1000 | శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీ కె. అబ్రాహాము | వేటపాలెం | 1000 | శ్రీ దేవసహాయం | ఒంగోలు | 200 |
| శ్రీ ఎన్.యస్.సి.సాల్మన్‌రాజు | గన్నవరం | 1000 | శ్రీ కె. ప్రసాదరావు | ఒంగోలు | 200 |
| శ్రీ వై. ప్రసాదరావు | విజయవాడ | 1000 | శ్రీ గాబ్రియేలు | గంగూరు | 200 |
| బిషప్ రెవ.డా॥యం.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 500 | శ్రీమతి మేరి దేవిడ్ | మచిలీపట్నం | 200 |
| అపో. ఎబినెజరు | హైదరాబాద్ | 500 | రెవ. దీనబంధు | మచిలీపట్నం | 200 |
| శ్రీమతి లీలాకుమారి | మచిలీపట్నం | 500 | శ్రీమతి సంపూర్ణ సాల్మన్ | నర్సరావుపేట | 200 |
| శ్రీమతి విజయకుమారి | మచిలీపట్నం | 500 | శ్రీ జస్వంత్‌లాల్ | హైదరాబాద్ | 200 |
| శ్రీమతి స్వతంత్రకుమారి | రాజమండ్రి | 500 | శ్రీ అశోక్‌కుమార్ | సికింద్రాబాద్ | 200 |
| శ్రీమతి దేవకరుణమ్మ | చీమకుర్తి | 500 | రెవ. పుల్లయ్య | గిద్దలూరు | 150 |
| శ్రీమతి రనిత | హైదరాబాద్ | 500 | శ్రీ బెనర్జి | మచిలీపట్నం | 150 |
| రెవ.డా॥జోసెఫ్ మోజెస్ | విజయవాడ | 500 | శ్రీ యం. శ్రీనివాసులురెడ్డి | పులివెందుల | 150 |
| రెవ.డా॥ఎబినెజర్ | విజయవాడ | 400 | శ్రీ వినయకుమార్ | వేటపాలెం | 150 |
| శ్రీ టి.డేవిడ్‌లివింగ్‌స్టన్ | నెల్లూరు | 400 | శ్రీ తెంటు శేఖర్ | విజయవాడ | 150 |
| శ్రీమతి నళిని | మచిలీపట్నం | 300 | శ్రీమతి లంకా సుశీల | విజయవాడ | 150 |

# ఇది పరిశుద్ధాత్మయేనా లేక కర్ణపిశాచా? 4

**(బైబిలు ఉపదేశిని - బైబిల్ కౌన్సిలింగ్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా)**

**రక్షణ, పవిత్రీకరణలు కేవలం పరిశుద్ధాత్మ క్రియ జరిగించటం ద్వారా క్రీస్తు ద్వారా మాత్రమే కృప చేత మాత్రమేనని ఎలా స్పష్టమవుతుందో చూడండి**

1. త్రిత్వమైన దేవుడు 'మనము తన యెదుట పరిశుద్ధుల మును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడక మునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను' ఎఫెసీ. 1:4. దేవుడు ఈ లోకాన్ని తయారు చేయక మునుపే మనలను క్రైస్తవులుగా సంపాదించాడు! అదే కృప, దేవుడు తన పిల్లలను 'ఏర్పరచు'కొన్నాడు. అదే కృప, 'స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకున్నాడు'. 6వ వచనంలోని మాటలు యివే. అది కూడా కృపే. పొందడం, స్వీకరించడం, ఏర్పరచు కొనడం అన్నీ దేవుడే! ఈ కృప అంతా మనకు దేవుని నుండే లభించిన తరువాత ఇప్పుడు కొందరు 'మనము ఇంకా దేవుని సంపాదించుకోవాలి' అని చెబుతారు. ఇది మీకేమైనా అర్థం అవుతుందా? అసలు అన్నిటికంటే ముందు, మన జ్ఞానం, మనకు దేవుని సంపాదించి పెట్టలేదు, అంతే కాదు;

2. రక్షణ పొందిన తరువాత నిజమైన పరిశుద్ధాత్మ మనలను 'గుర్తించి' విశ్వాసమందు 'ముద్రిస్తాడు'. మళ్ళీ కృపచేతనే నిజమైన పరిశుద్ధాత్మ మన యెడల మరి అధికంగా తన కార్యము జరిగిస్తున్నాడు. 'విశ్వాసముంచి వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి' ఎఫెసి. 1:13. మనము ఆయనను ముద్రించలేదు, మనము ముద్రించబడితిమి. ఆయన మనలను ముద్రిస్తాడు! మళ్ళీ ఈ మాటలు, పరిశుద్ధాత్మ మన యెడల తన కార్యము అధికాధికంగా చేస్తున్నాడని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. దీనిపై ఎక్కువగా ధ్యానించండి, అప్పుడు నీ ప్రాణము లోతైన ఆయన కృపనుబట్టి ఆయనను ఆరాధిస్తుంది, స్తుతిస్తుంది! కొందరు దైవకృపను చాప కిందికి తోసివేసి యిది కేవలం, వెలుపలి ముద్రయేగాని అంతరంగ ముద్రకాదని చెబుతారు. ఇది కేవలం అవిశ్వాసము, అబద్ధము తప్ప మరేమి కాదు! ఆ తరువాత అంశం గమనించండి!

3. 'దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఈ ఆత్మ ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు' ఎఫెసి. 1:14.

దేవుడు తన కృపను, పరిశుద్ధాత్మ ద్వారా ఎంతదూరం పొడిగించాడో గమనించారా? కృప, రక్షణ పొందునంత వరకు మాత్రమే కాదు, పవిత్రపరచబడునంత వరకు మాత్రం కూడా కాదు గాని, విమోచనము కలుగునంత వరకు క్రైస్తవులకు, నేడూ మరియు పరలోకమును, విమోచన ఒక వాగ్దానము. కృప – దేవుడు మనలను సంపాదించుకోవడం – మనము పరలోక మహిమలకు చేరునంత వరకు కొనసాగుతూనే ఉంటుంది. అంటే, శాశ్వతకాలం! ఒకవేళ యిది నిజం కాకపోతే కీర్తనల పుస్తకం నుండి ఆశ్చర్యకరమైన కృప అనే పాట పాడుకోవచ్చు! నిజమైన పరిశుద్ధాత్మ, 'విమోచనము కలుగునంత వరకు (నిమిత్తము) మన స్వాస్థ్యమునకు సంచకరువు (హామీ)గా ఉన్నాడు!' దేవుడే మన కోసం ఇదంతా చేస్తూ ఉంటే, మనం మన కోసం ఇంతకంటే అధికంగా సంపాదించుకోవడం సాధ్యమయ్యే పనిగా కనబడుతున్నదా? మహిమకరమైన దేవుని కృప నిమిత్తం ఆయనను ఆరాధించడం ఆయనకు లోబడి ఉండటం కంటే అధికమైనది ఏదైనా ఉందా?

**మనము దేవుని సొత్తు, ఎందుకంటే ఆయన మనల్ని క్రీస్తు రక్తము చేత కొన్నాడు**

దేవుడు మనకోసం తన సొంత కుమారుని రక్తాన్ని మూల్యంగా చెల్లించాడు. మనం, మన రక్తం, మన చెమట, మన కన్నీళ్ళచేత మరి ఎక్కువగా ఆయనను సంపాదించు కుంటాము! దేవుడు మనలను తన సొంత కుమారుడైన యేసుక్రీస్తుతో సహవారసులను చేశాడు. క్రీస్తుకున్న ఆధిక్యతలన్నీ మనవే! మరి మనం అంతకంటే ఎక్కువ కావాలని కోరుతున్నాం. మన అహంకారాన్ని బట్టి దేవుడు మనలను క్షమించును గాక! కాబట్టి అప్పుడు, మనము నిజమైన క్రైస్తవులమై యున్న యెడల, మనము యిదివరకే 'దేవుని సొత్తయిన ప్రజలము' అని అప్పుడు తెలుసుకుంటాం!

ఎంతకాలం?

# ఆయన మా నాన్న కాదు

**(డా॥ పి. సతీష్‌కుమార్, కల్వరి టెంపుల్, హైదరాబాద్‌వారి రచన)**

అతనో పేదోడు, కాని మంచితనంలో తనంత ధనికుడు ఎవరూ లేరు. తానో మొరటోడు కాని తనకున్నంత మెత్తని మనసు మరొకరికి లేదు. అతనికి కష్టమంటే ఏంటో తెలుసు. కడుపుమంట ఎలా ఉంటుందో ఇంకా బాగా తెలుసు. అందుకే తన బిడ్డ తనలా బతకకూడదని, కడుపు మంటతో మాడకూడదని తలంచేవాడు. తాను పేదవాడై నప్పటికీ తన కూతురు మాత్రం పైకి రావాలని కలలు కనేవాడు.

తాను చేసేది కూలిపని. తన బిడ్డ మాత్రము ఎన్నడూ కాని పని చేయకూడదని గొప్పగా ఊహించుకొనేవాడు. అందుకే అది ఎంత కష్టమైనా తనకున్న ఒక్కగానొక్క కూతుర్ని బాగా చదివించాలని, గొప్ప చేయాలని తలంచి స్కూలు చదువైన వెంటనే పై చదువులకు తన కూతుర్ని పట్టణానికి పంపించాడు. ఒరేయ్! నీ కూతుర్ని పట్నం పంపిస్తున్నావు డాక్టర్ని చేద్దామనా? లేక కలెక్టర్ని చేద్దామనా? నీకే పూట గడవడం అంతంత మాత్రం, ఆశకైనా హద్దు లుండాలిరా! అని ఓ పెద్దాయన అంటుంటే హృదయంలో ఎంతో నొచ్చుకున్నాడు. తాను పేదవాడిననేగా వీరికి ఇంత లోకువ. ఏం! పేదవాడి కూతురు చదువుకో కూడదా? పేదవాడి కూతురు డాక్టరు కాకూడదా? ఏమైనా సరే! నా రక్తం చిందించైనా నా కూతుర్ని డాక్టర్ని చేస్తాను. గొప్ప దానిగా చూస్తాను. నాలాగ నా బంగారుతల్లి కష్టపడ కూడదు. ఆకలిమంటలో అలమటించకూడదు. అనేకమంది ఆకలి తీర్చేదిగా నా కూతురు కీర్తిని సంపాదించాలని ఆశపడి తన కూతురుకు 'కీర్తి' అని పేరు కూడా పెట్టుకున్నాడు.

ఏమే మీ నాన్నగారు ఏం చేస్తారు? అని అడిగింది గీత. మా నాన్నగారు వ్యవసాయం చేస్తారు. మాకు రెండు ఎకరాల పొలం వుంది. దాన్ని చూసుకుంటారు అని అంది స్నేహ! మరి మీ నాన్నగారు అని ఎదురు ప్రశ్న వేసింది. మా నాన్నగారు ఆర్.ఎం.పి. డాక్టరు. మాది మధ్య తరగతి కుటుంబం అని జవాబిచ్చింది గీత. స్నానంచేసి బయట కొచ్చిన కీర్తిని చూసి వాళ్ళు, కీర్తి మీ నాన్నగారు ఏం చేస్తుంటారని ఒక్కసారిగా అడిగారు. అందుకు కీర్తి ఎంతో గర్వంగా నవ్వుతూ మా నాన్నగారు మా ఊరి ప్రెసిడెంట్, మాకు 25 ఎకరాల పొలము ఉంది. మా ఇంట్లో ఎంతోమంది కూలివాళ్ళు పని చేస్తారు. మా గురించి చెప్పాలంటే చాలా వుందిలే... అలా మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా చూస్తూ వుండిపోయి గీత, స్నేహ నోట మాట రాలేదు. గీత, స్నేహ మాత్రం చక్కగా చదువుకునే వారు. కాని కీర్తి సరిగా క్లాస్‌లకి అంటెండయ్యేది కాదు. సరిగా చదువుకోదు. పంపించిన డబ్బంతా సినిమాలకు, చెడు పుస్తకాలకు, హోటల్ తిండికి సరిపోతుండేది. పైగా అబ్బాయిలతో స్నేహము, వారిని సినిమాలకు హోటల్స్‌కి తీసుకెళ్ళడం వారికి అయ్యే ఖర్చంతా తానే చెల్లించేది. హాస్టల్‌కి చాలా ఆలస్యంగా వచ్చేది. కొన్ని రాత్రులు అసలు వచ్చేది కాదు. ఎన్నోసార్లు గీత, స్నేహ ఇద్దరూ కీర్తిని మందలించారు. నువ్వేదో బాగా చదువుకుంటావని, పైకొస్తావని మీ నాన్నగారు నిన్ను పట్టణానికి పంపిస్తే నువ్వు ఈ విధంగా తిరగడం మంచిది కాదు. అందుకు కీర్తి 'చూడండీ! జీవితం అనేది ఐస్‌క్రీసమ్ లాంటిది. టైమ్‌కి అనుభవించకపోతే కరిగిపోతుంది'. ఈ వయస్సు ఈ సరదాలు మరలా జీవితంలో తిరిగి రావు. కనుక ఎంజాయ్ చేయాల్సిన సమయంలో ఎంజాయ్ చేయాలి అని వాళ్ళ నోళ్ళు మూయించింది.

తన దుబారా ఖర్చులకు తన తండ్రి పంపించే డబ్బులు సరిపోక, ఇంకా డబ్బులు కావాలని పుస్తకాలు కొనుక్కో వాలని, ప్రైవేటు క్లాసులకు ఎక్స్‌ట్రా ఫీజులు చెల్లించాలని ఏవేవో కట్టుకథలు అల్లి ఉత్తరాలు వ్రాసేది. అక్కడ కూలినాలి చేసుకొని కడుపు నింపుకునే తండ్రి తన కూతురు కష్టపడ కూడదని కాలేజి ఫీజు నిమిత్తము ఒక పూట భోజనం చేయటం ఎప్పుడో మానేశాడు. ఇప్పుడు ఇంకా డబ్బులు పంపాలంటే కొన్ని రోజులు సొంతం పస్తులుండాల్సిందే!

తండ్రి కడుపు మాడ్చుకొని పచ్చి మంచినీళ్ళతో కడుపు నింపుకొని తన కూతురు గొప్పగా చదువుకొని కీర్తి సంపాదిస్తే అదే చాలు. నేను ఉంటే ఏమి, ఊడిపోతే ఏమి. నా కూతురు చల్లగా బ్రతికితే అదే పదివేలు.. అని ప్రతి పైసా కూడబెట్టి తన కూతురికి పంపేవాడు. కీర్తి తన స్థితి, గతి ఎప్పుడో మర్చిపోయింది. అహం, గర్వంతో కళ్ళు కానక జీవించడం మొదలుపెట్టింది.

కన్నకూతుర్ని చూసి చాలాకాలం అయింది. ఎలా వుందో ఒకసారి వెళ్ళి వద్దామని తన కూతురికి ఇష్టమైన లడ్డులు, చకోడీలు తయారు చేసుకొని, ఎప్పుడు కూతుర్ని చూస్తానా? అని ఆత్రంగా పట్టణం బయలుదేరాడు. నా కూతురు బాగా చదువుకుంటుంది, నా ఆశలను, నా ఆశ యాలను, పరువును నిలబెడుతుంది, పేదవాడు కూడా తన కూతుర్ని గొప్ప చదువు చదివించగలడని నా కూతురు నిరూపిస్తుందని కలలు కంటూ, కాలేజీ హాస్టల్‌కు చేరాడు. అమ్మా! ఇక్కడ కీర్తి మా అమ్మాయి ఎక్కడ వుంది అని ప్రశ్నించాడు గీతను. గీత ఆశ్చర్యపడుతూ... కీర్తి మీ అమ్మాయా? ఒక గంటలో వస్తుంది అని జవాబిచ్చింది. ఆ గంట ఎంత త్వరగా అవుతుందా? అని ఎప్పుడు తన కూతురును చూస్తానా? అని వేయి కళ్ళతో ఎదురుచూశాడు.

ఎప్పుడో పొద్దున తిన్నాడు చద్దన్నం. ఒక ప్రక్క అలసటతో కంటికి కునుకు పడుతున్నా తన కూతురు కోసం కళ్ళార్పకుండా చూస్తున్నాడు. గంటయింది, రెండు గంటలయ్యింది... రాత్రి 12 గంటలకు ఏదో మోటారు సైకిల్ శబ్దమైతే గేటు దగ్గర కూర్చున్న తండ్రి ఆశతో చూశాడు. ఆ కుర్రాడి బైక్ మీద నుండి ఆ అమ్మాయి క్రిందకి దిగి హాస్టల్‌కి రాబోతుంటే... వాడు తన కూతురు చేయి పట్టుకుని లాగటం తన కళ్ళముందే సరసాలాడటం చూసి గుండె ద్రవించిపోయి, కుప్పకూలిపోయాడు. ఆ ప్రక్కన కూర్చున్నది తన తండ్రని గ్రహించక తన తండ్రి ముందు నుంచే హాస్టల్‌కు వెళ్ళిపోయింది కీర్తి. ఏమే! నీ కోసం మీ నాన్నగారు వచ్చారు చూశావా? అని అడిగింది గీత. మా నాన్నగారా? చూద్దాం రా! అని గీత, స్నేహలతో కలిసి క్రిందికి వచ్చింది కీర్తి. అప్పటికే సగం చచ్చిపోయిన ఆ ముసలాయనను చూచి నిద్రపోతున్నాడేమో అనుకొని ఈయన మా నాన్నకాదు, ఈయన మా ఇంట్లో పనివాడు. నేను మాట్లాడి వస్తాను మీరు పదండి అని వారిని పంపించింది కీర్తి. ఎందుకు హాస్టలుకి వచ్చావు. డబ్బులు పోస్టులో పంపవచ్చుగా అని విసుక్కుంటూ, నాలుగు చీవాట్లు పెట్టి తన తండ్రి దగ్గర్నుండి తనకు కావలసిన డబ్బులు తినుబండారాలు తీసుకొని ఆ రాత్రికి రాత్రే తండ్రిని పంపి వేసింది. నడుస్తున్నాడు కానీ, తన కళ్ళముందు ఆ కుర్రాడు, కూతురు బరితెగించిన... ఆ దృశ్యం, ఇతను మా నాన్నకాదు పనివాడు అనే మాటలు, తన చెవుల్లో మారుమ్రోగుతూ శూలాల్లాగా గుచ్చుకుంటున్నాయి. అడుగు వేయలేక పోతున్నాడు. ఆ పేద గుండె క్షోభను తట్టుకోలేకపోయింది... ఛీ! ఛీ! కూతుళ్ళు పుట్టాలి కాని నాలాంటి కూతురు ఏ తండ్రికి పుట్టకూడదు.. అంటూనే ఆ నోరు మూగబోయింది.

ప్రొద్దున హాస్టల్ దగ్గర్లో వున్న రైలు పట్టాల దగ్గర జనం మూగారు. కాలేజీకి వెళ్తూ ఏం జరిగిందో చూద్దాం గీత, స్నేహలతో కలిసి జనంలోంచి తొంగి చూసింది కీర్తి. ఇంకెవరు? తన తండ్రి! నాన్నా.... అంటూ ఏడుద్దామంటే పనివాడని అబద్ధం చెప్పాను. ఇప్పుడు నాన్న అంటే ఉమ్మేస్తారు. తన కళ్ళముందే మున్సిపాలిటీ వారు తన తండ్రి శవాన్ని తీసుకెళ్తుంటే... కన్న కూతురి కన్నీటికి కూడా నోచుకోని ఆ పేద తండ్రి దిక్కుమాలిన వాడిగానే తీరని లోకానికి వెళ్ళిపోయాడు.

ప్రియ చదువరీ! నీ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని, వారి రక్తాన్ని చెమటగా మార్చి నీవు బాగా చదువుకోవాలని, బాగుపడాలని నిన్ను కాలేజికి పంపిస్తే నీవు చేస్తుందేమిటి? నువ్వు కూడా కీర్తిలాగే జీవిస్తే ఆ తండ్రి కూడా కీర్తి తండ్రిలాగే...! ఊహించగలవా...? అందుకే... దయచేసి, నేడైనా దేవునియందు భయభక్తులు కలిగి యోసేపు వలె పాపానికి రాజీపడక గొప్ప కీర్తిని సంపాదించి క్రైస్తవ లోకం గర్వించే విధంగా దేవునికి మహిమకరంగా జీవించి నీ తల్లిదండ్రులను సంతోష పెడతావని ఆకాంక్షిస్తున్న...

మీ సతీషన్న.

నీ యౌవనేచ్ఛలను విడచి పారిపొమ్ము. పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయు వారితో కూడా నీతిని, విశ్వాసమును, ప్రేమను, సమాధానమును వెంటాడుము' (2తిమో. 2:22).

సాక్ష్యము

# గుజ్జం రమేష్, చిలంకూరు

గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం నర్సరావు పేటకు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న పొనుగుపాడు గ్రామము మా స్వగ్రామము. మా ఊరిలో అధిక జనాభా వ్యవసాయము చేసి జీవిస్తారు.

మా తండ్రిగారు, వారి పితరులు అందరూ వ్యవ సాయం చేసి జీవించారు. మాకు మాగాణి మెట్ట కలసి పది ఎకరాలు ఉంది. మా తండ్రిగారు గుజ్జం శేషారాయుడు మా తల్లిగారు నాగేశ్వరమ్మ. మేము ముగ్గురు సంతానం. మా అక్క పద్మావతి, నా పేరు రమేష్‌బాబు, తమ్ముడు సత్య నారాయణ. చదువు విలువ తెలియదు. నేనొక్కడినే చదువు కున్నాను. మా వూరి జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదివి నరసరావుపేటలో కాలేజీ చదువు సాగించాను.

నా పన్నెండవ ఏట నుండి నాలో కమ్యూనిస్టు భావాలు తలెత్తాయి. అందువల్ల కాలేజి చదివేటప్పుడు పార్టీ విషయం గోడల మీద వ్రాసేవాడిని. నా స్నేహితులతో కలసి పార్టీ మీటింగులు పెట్టేవాడిని. మా తండ్రిగారు నా విషయంలో చాలా అసహనంగా ఉండేవారు. చిన్నతనం నుండి బొమ్మలు గీయటం, రకరకాలుగా అక్షరాలు వ్రాయటం, ఫోటోలు తీయటం అంటే ఇష్టం.

మా తండ్రిగారు వ్యవసాయం చేస్తూనే వేదాలు వల్లించే వాడు. మంత్రం, తంత్రం చేసేవాడు. రామభక్తుడని ఆయనకు పేరుంది. పెళ్ళిళ్ళు చేసేవాడు, కవిత్వం చెప్పేవాడు. నాకు అయిదవ సంవత్సరంలోనే పాము మంత్రం నేర్పించాడు. నన్ను అన్ని విషయాల్లో ఆయనవలె వుండాలని కోరేవాడు. అందుకని వ్యవసాయం చేయమని నన్ను పిలిచేవాడు. మా అక్కకి పెళ్ళి అయిపోయిన తరువాత నన్ను చదువు మాని వ్యవసాయం చెయ్యమన్నాడు. మా తండ్రితో కుదరలేదు. కష్టపడి పని చేయకపోతే ఇంట్లో స్థానం లేదన్నాడు. మా ఊర్లోనే మాకొక పాత ఇల్లు ఉంది. దానిని బాగు చేసికొని అందులో ఫోటో స్టూడియో పెట్టి వేరుగా ఒంటరిగా జీవించసాగాను. ఆరునెలల తర్వాత తండ్రి పిలిచినా పోలేదు. ఆ విధంగా మూడు సంవత్సరాలు గడచిపోయాయి. నా స్టుడియో ప్రక్కన కొరిటాల వెంకటేశ్వర రావుగారి కుటుంబం నివసిస్తున్నారు. వారు నన్ను ఎంతో ఆదరించారు. వారికి ముగ్గురు ఆడపిల్లలు. మాధవి, మల్లేశ్వరి, పద్మావతి. అందరూ చదువుకుంటున్నారు. నాకు 26 సంవత్సరాల వయస్సులో మల్లేశ్వరి, నేను వివాహం చేసుకోవాలనుకున్నాము. అయితే మా యింటి వారు, మా చుట్టాలు ఈ పెళ్ళికి ఒప్పుకోలేదు. అయితే ఒక సంవత్సరం తర్వాత ఒప్పుకున్నారు.1989 మే 14న మల్లేశ్వరితో నా వివాహం జరిగింది. మా తండ్రిగారు కొంత ధన సహాయం చేసిన తర్వాత నేతాజి ఫోటో స్టూడియోని ప్రారంభించాను. మా తండ్రిగారు అస్వస్థులైనారు. అప్పుడు ఆస్తి పంపకాల విషయం ప్రస్తావన వచ్చింది. ఆస్తి పంపకంలో మా తండ్రి గారు తనకు సహాయకుడిగా ఆయనను అంటిపెట్టుకొని యున్న నా తమ్ముని పక్షము వహించి నాకు అన్యాయము చేసినట్లుగా నేను భావించాను. అందువల్ల మా మధ్యలో విభేధాలు పెరిగాయి.

ఒకసారి పొలములో నాకు, మా తమ్ముడికి, మా తండ్రికి ఘర్షణ జరిగి నేను గాయపడి పొలములో పడి పోయాను. ఈ సంగతంతా చూసిన గుడికందుల మోషే అనే దేవుని బిడ్డ నన్ను ఆదరించాడు. మోషే రజకుల కులములో పుట్టి అన్యునిగా ఉండి యేసునామమున రక్షణ పొంది తను తన సంపాదన చూసుకుంటూనే అనేకులకు యేసుని అందించేవాడు.

మోషే నాతో మాట్లాడుతూ 'నీ కొరకు నేను చాల ఆలోచించాను. రమేష్ నాకు కావాలి, రమేష్ కొరకు నువ్వు ప్రార్థన చెయ్యి అని యేసు చెప్పాడు. కనుక నువ్వు యేసును గురించి తెలుసుకో' అని నాకు ఒక క్రొత్త నిబంధన ఇచ్చాడు. నేను అది చదవటం ప్రారంభించాను. నాకు యేసును గురించి చెప్పున్నంతసేపు నా మనసు నెమ్మదిగా ఉండేది. మోషే వెళ్ళిపోయిన తర్వాత నిరుత్సాహంగా ఉండేది. నేను బహిరంగంగా బైబిలు చదవటానికి కాని, ప్రార్థనలకు ఎక్కడికైనా వెళ్ళటానికి కాని భయపడేవాడిని. మా కులస్తులకు భయపడేవాడిని. మోషే వాక్యము చెప్పేటప్పుడు ఇంటి

తలుపులు వేసేవాడిని.

నేను ప్రజలకు యేసు విషయంలో భయపడటం చూసి మోషే తన సాక్ష్యము ఇలా చెప్పాడు.

నా అసలు పేరు శ్రీను. మా తల్లిదండ్రులు యేసును నమ్ముకొని కులం వారి వలన చాలా బాధలు శ్రమలు అనుభవించారు. నాకు 14వ సంవత్సరములో మెదడు వాపు వ్యాధి వచ్చింది. నర్సరావుపేటలోని మత్తి పెద్దయ్య హాస్పటల్లో చేర్చారు. అక్కడ 14 రోజులు ముక్కులో గుండా ద్రవ ఆహారం పెట్టించి వైద్యం చేయించినా చనిపోయాను. తెల్లవారి నాలుగు గంటలకు చనిపోతే డాక్టరుగారు శవాన్ని ఇంటికి తీసుకొని వెళ్ళమని తన ఇంట్లోకి వెళ్ళిపోయాడు. అయితే మా అమ్మ తను ఒంటిరిగా ఇంటికి వెళ్ళి దేవుని ప్రార్ధించి ఉదయం 11 గంటలకు డాక్టరుగారి దగ్గరకు వెళ్ళి 'అయ్యా నా కుమారుని మరోసారి పరీక్షించండి, మా యేసయ్య చనిపోయిన లాజరును మూడు రోజుల తర్వాత మరలా బ్రతికించాడు. నా కుమారుని కూడా బ్రతికిస్తాడు' అని చెప్తే, ఆయన ఆమెను పంపివేస్తుంటే ఆమె డాక్టరును బ్రతిమాలి 'అయ్యా నేను మీ గుడ్డలు చాలాకాలంగా ఉతుకుతున్న మీ చాకలిని. కనీసం అందుకు కృతజ్ఞతగా అయినా నా కుమారుని ఒక్కసారి పరీక్షించండి' అని డాక్టరు కాళ్ళు పట్టుకొని ఏడ్చింది. డాక్టరు మరలా హాస్పిటల్‌కి వచ్చి శ్రీను చెయ్యి పట్టుకొని నాడి చూచి 'చచ్చిపోయాడు' అని చేయి వదలి వెళ్ళటానికి వెనుతిరిగి వాకిలి వద్దకు వచ్చి అటు చూస్తే శవం చెయ్యి కదిలింది. డాక్టరు వెనక్కు వచ్చి పరీక్షించి 'నీ దేవుడు గొప్పవాడమ్మా. చనిపోయిన నీ కొడుకును ఏడుగంటల తర్వాత మళ్ళీ బ్రతికించాడు' అని చెప్పి బజారులో ఒక మాత్ర కొనుక్కు రమ్మని వైద్యము ప్రారంభించాడు. తర్వాత నాకు ఒక సంవత్సరం మళ్ళీ మాటలు నేర్పించి బాగు చేశారు. కనుక – రమేష్ యేసుప్రభువు శక్తిగల జీవముగల దేవుడు. నువ్వు ధైర్యంగా నిలబడు' అని చెప్పాడు.

నేను యేసుని హృదయంలో విశ్వసించాను కాని నా తండ్రి మీద, తమ్ముని మీద నా పగ రోజురోజుకు పెరుగు తున్నది. నా బొడ్లో కత్తి పెట్టుకొని తిరిగే వాడిని. ఎప్పుడైనా వీలు దొరికితే వారిద్దరిని చంపాలని నిశ్చయించుకొని గడ్డం పెంచటం ప్రారంభించాను.

గుంటూరు పట్టణంలో జాకబ్‌గారనే క్రైస్తవ సంస్థ అధిపతి, అమెరికా వారిని పిలిపించి మీటింగులు పెట్టించాడు. ఆ మీటింగులకు వెళ్దామని మోషే నన్ను ప్రేరేపించాడు. నేను కూడా వెళ్ళాలని నిశ్చయించుకొన్నాను. కాని నా పొలములో వరి కోతకు వచ్చింది. అప్పుడు మోషే సుబ్బారావు అనే యేసుని ఎరిగిన మరొక యౌవనస్తుడు నాకు కోత పనిలో సహాయపడి ముగించి గుంటూరు ప్రయాణమయ్యారు.

మా యింటికి వచ్చారు. మీటింగులకు వెళ్తున్నారా? అని నేను అడిగాను. నేను రావడం లేదని వారు ఆశ్చర్య పోయారు. నా ప్రక్కనున్న నా భార్య, అదేంటి మిమ్మల్ని మీటింగులకు తీసికొని పోవాలని వీరు ఇంత కష్టపడితే అలా అంటారేంటి అన్నది. అప్పుడు మధ్యలో ఒక స్త్రీ కలుగ జేసుకోవడం నాకు కోప కారణమై చేతిలో బైబిలు ఆమె ముఖానికి తగిలేటట్లు విసరికొట్టి నేను మంచం మీద పడిపోయాను. ఈ హఠాత్పరిణామానికి మోషే సుబ్బారావు ఇద్దరు వారి ఇండ్లకు వెళ్తే ఆ రాత్రంతా నిద్రపట్టలేదు. నేను ఆరేళ్ళ బాలుడినైనట్లు, నా తలవెంట్రుకలన్నీ లేచి నిలబడి నట్లుగా అనిపించింది. తెల్లవారగానే లేచి మోషే సుబ్బారావుతో కలసి మీటింగుకు గుంటూరు వెళ్ళాను.

మూడవరోజు మీటింగులు బిల్‌పైపర్ అనే అమెరికన్ ప్రసంగిస్తు.... 'ఒక ప్రదేశములో ఒక పాస్టరు మంచి సేవ చేస్తుండగా ఆయనకు వ్యతిరేకముగాచాలమంది పోగై ఈ క్రైస్తవమత ప్రచారకుని చంపాలి అని అనుకొని పాస్టరు గారింటికి రాత్రి జామున వెళ్ళారు. పాస్టరు గారింటి తలుపు తట్టుచుండగా తన పసివాడైన కుమారుని ఎత్తికొని ఇంటి తలుపు తీయగానే ఆయనను కత్తితో పొడిచారు. ఆయన తన చేతిలోని కుమారుని తన భార్య చేతికిచ్చి చనిపోతూ 'నన్ను పొడిచిన వారిని క్షమించుము' అని చెప్పాడు.

ఈ ప్రసంగము వింటున్న నా మీదకు బలమైన శక్తివంటిది ఆవరించింది. నేను వెంటనే లేచి బయటకు వస్తుంటే నా ముఖంలోని మార్పు గమనించిన మోషే, సుబ్బారావు నా వెంట వచ్చారు. కాని నేను చాలా వేగంగా సాగిపోతున్నాను. కొందరు సువార్తికులు కూడా నా వెంట వచ్చి తమ చేతిలోని బైబిలు నా తల మీద పెట్టి ప్రార్ధించ నారంభించారు. అప్పుడు నేను మామూలు మనిషినయ్యాను.

ఆ మధ్యాహ్నం ప్రార్ధనలో ఆత్మ నా మీదకు వచ్చి నీ పాపాలు ఒప్పుకో అని తొందర చేస్తుంది. అప్పుడు నేను నా

సంగతి మోషేకి చెప్పి. మా ఊరు ఒంటరిగా వచ్చి నేరుగా మా తండ్రి ఇంటికి వెళ్తుంటే మూడు సంవత్సరాల తర్వాత తండ్రి ఇంటికి వస్తున్న నన్ను అందరూ వింతగా చూడసాగారు. మా తండ్రి ఇంటిలో మా నాయనమ్మ, మా అమ్మ, మా తమ్ముడు, మా నాన్న ఉన్నారు. వాళ్ళ దగ్గరకు వెళ్ళి ఏడుస్తూ నా తప్పులు క్షమించమని అడిగాను. అక్కడ నుండి ఇంటికి వచ్చి ప్రార్థిస్తుంటే నా చిన్నతనపు పాపాలు అన్నీ నా ఎదురుగా ఉన్నాయి. ఒక స్వరము నా తప్పిదాలను ఒప్పుకోమని చెప్తుంది. మరొక స్వరము నీటిని ఒప్పుకోవద్దు అని చెప్తుంది. నా శరీరానికి శ్రమ, నా హృదయానికి ఆనందం కలిగాయి.

ఒక మధ్యాహ్నం పొలాలలో ప్రార్థన చేసుకోవడానికి వెళ్తుంటే కంది చేలో అపస్మారకము వచ్చి పడిపోయాను. జనం నాకు మూర్ఛ వ్యాధి వచ్చిందనుకున్నారు. ఆరు నెలల వయస్సున్న నా కుమారుని దేవుని సేవకి సమర్పించుకున్నాను. అంతకు ముందు బైబిలు అంతగా చదువలేదు. ఇప్పుడు బైబిలు చాలా ఆశగా చదివి, ప్రార్థించేవాడిని. మోషే, సుబ్బారావులు నా ఇంటి ముందు ప్రార్థన కూడిక పెట్టించారు.

కూడిక అయిన తర్వాత అందరూ వెళ్ళిపోయారు. నా గదిలోకి వెళ్ళి, 'నాయనా నేను కమ్యూనిష్టును. ఏదైనా చూస్తేనే కాని నమ్మను. నువ్వు నాకు దర్శనమివ్వు. లేకుంటే నాకు శక్తి రాదు' అని ప్రార్థన చేస్తున్నాను. అకస్మాత్తుగా నా గదంతా వెలుగు మయమైంది. తెల్లని వెలుగు. ఆ వెలుగు నుండి 'నీవు నన్ను చూడలేవు. నీ నోటి ద్వారా నేను నిన్ను వాడుకుంటాను' అని వినిపించాయి.

అప్పటి నుండి దేవుని వాక్యము ప్రకటిస్తున్నాను. ఎవరినైనా నేను కలసికొనినప్పుడు వారి పాపాలన్నీ నాకు కనబడుతుండేవి. నేను వారికి చెప్పినప్పుడు వారు నన్ను కొట్టేవారు. అప్పుడు నేను మా మామ అంటే మల్లేశ్వరి తండ్రి దగ్గరకు వెళ్ళి 'ఇక్కడ ఉండటం కష్టం నన్ను ఎక్కడికైనా తీసుకొనివెళ్ళు ఇక్కడే వుంటే నీ కూతురు తాళి తెగిపోతుంది' అన్నాను. అప్పుడు ఆయన 'తెగిపోతే తెగిపోయింది ముందు నువ్వు ఇక్కడ నుండి వెళ్ళు' అన్నాడు.

ఆ సమయంలో పెదనందిపాడు నుండి నా మేనమామ చాగంటి శ్రీనివాసులుగారు వచ్చారు. ఆయనతో 'నన్ను ఇక్కడ నుండి తీసికొని వెళ్ళు' అన్నాను. ఆయన నన్ను తనతో తీసికొని వెళ్తుండగా, నాకు మతిభ్రమణం అని మా తండ్రి, తమ్ముడు, బంధువులు కలసి నన్ను గుంటూరులోని మానసిక వైద్యశాలకు తీసికొని వెళ్ళారు. అప్పుడు డాక్టరుగారి దగ్గరకు వెళ్ళి జరిగిన సంగతంతా వివరించి చెప్పారు. డాక్టరుగారు కొన్ని మందులు ఇచ్చి పంపించారు. మందులు తీసికొని భార్యతో కలసి పెదనందిపాడు వచ్చి అక్కడ ఫోటో స్టూడియో పెట్టి ఒక సంవత్సరం అయిన తర్వాత నా భార్యని పుట్టింటికి పంపి హైదరాబాద్‌లో ఒక బైబిలు కాలేజిలో చేరి ఒక సంవత్సరం తర్ఫీదు పొంది పొనుగుపాడు వచ్చి భార్యను తీసికొని విజయవాడ వద్ద పెనుమాకలో కాపురం పెట్టి విజయవాడలో ఆర్టిస్టుగా పనిచేస్తూ దేవునిలో ఎదిగి, ఒకరోజు ఉపవాస ప్రార్థనలో దేవుడు యెషయా 61వ అధ్యాయం మొదటి వచనం నా కళ్ళ ఎదురుగా పెద్ద అక్షరాలతో కనిపించాయి. ఇది దేవుని నడిపింపు అని తెలుసుకొని హైదరాబాద్‌లోని బిలివర్సు చర్చికి వెళ్ళి బైబిలు కాలేజిలో చేరాను.

అక్కడ ప్రకాశం జిల్లా వాస్తవ్యులతో పరిచయమై సేవార్థమై ప్రకాశంజిల్లా చవటపాలెం వచ్చి సేవ ప్రారంభిం చాను. అప్పుడు 8 సంవత్సరాల కుమారునితో నా భార్య నా వద్దకు వచ్చింది. ప్రభువు చిలంకూరులో సేవ చూపించాడు.

రెండు సంవత్సరాలు చిలంకూరులో సేవ చేసిన తర్వాత మంచి సంఘము ఏర్పడినది. సంఘ సభ్యులే చర్చీని, నాకు నివాసమును కట్టారు. ప్రతి దినము దేవుడు తన ఆత్మతో నన్ను వాడుకొనుచు అనేక అద్భుతములు, సూచన క్రియలను జరిగించనారంభించాడు.

ఈ సంగతులు హన్నాకృప మాసపత్రిక వారికి తెలిసి నా వద్దకు వచ్చి నా సాక్ష్యము హన్నాకృపలో ప్రచురించటం జరిగినది. ప్రభువు నామమునకు స్తోత్రము. ఇప్పుడు నా కుమారుడు ఢిల్లీలో బి.టిహెచ్. చదివి కేరళలో ఏషియన్ బైబిల్ కళాశాలలో బి.డి. చదువటానికి వెళ్ళాడు.

1992లో రమేష్ అనే నా పేరును ఒక దైవదాసుని ద్వారా జోసఫ్ కిషోర్‌గా మార్చబడినది. స్త్రీల మధ్య నా భార్య సేవ చేయుచున్నది. ఆమె పేరు ఇప్పుడు ప్రకాశిని. మా కొరకు, మా సంఘము కొరకు ప్రార్థించండి. గుజ్జం జోసఫ్ కిషోర్, చిలంకూరు, వయా చీమకుర్తి, మద్దిపూడి మండలం, ప్రకాశం జిల్లా. ఫోన్ : 9949460173.

# యూదా ఇస్కరియోతు

## (ఏకపాత్రాభినయం - రచన : రెవ. గోను రాజమణి, యు.ఎస్.ఏ.)

సమయం : రాత్రివేళ

(ఆతృత, ఆందోళనతో యూదా ఇస్కరియోతు దేవాలయ ప్రాంగణంలోనికి ప్రవేశం)

(గాలి విసురుతో దేవాలయపు తెరల ధ్వని, దూరంగా ఉరుముల ధ్వని అప్పుడప్పుడు వినిపిస్తుంటాయి.

**తెరవెనుక :** ఎవరది? ఎవరక్కడ? మాట్లాడవేం?

**యూదా :** నేనే! యూదాను! ఇస్కరియోతు యూదాను గుర్తించలేదా! కొన్ని ఘడియల క్రితమే మానవ చరిత్రను మార్చి వేసిన యుదాను వైణిక శాస్త్రంలో వినూత్న సాంప్రదాయానికి శ్రీకారం చుట్టిన ప్రప్రథముడ్ని, నా విమోచకుని విక్రయించిన వ్యాపారస్తుడిని నేనే! ఇప్పుడైనా గుర్తించారా! నేనెవరో!

ధనమే జీవితాశయమని, యీ లోకంలో ధనమే ప్రదానమని, జగతి యావత్తు యీ ధనం మూలంగానే సంచరిస్తుందని నమ్మాను. ఈ ముష్టి ధనంకోసం నా సర్వస్వం ధారపోశాను. రెండు చేతులా సంపాదించాను. యేసును అప్పగిస్తే ముప్పది వెండి నాణెములన్న బేరంతో నా కళ్ళు చెదిరాయి. హృదయం ఉప్పొంగింది. మనసు ఉద్రూత లూగినిది. కాదా మరి? ఒకే ఒక ముద్దుకు ముప్పది వెండి నాణెములు. ఈ దెబ్బతో నా దరిద్రం తీరిపోతుంది. ఊరు వాడా తిరిగి పొట్ట కూటికోసం పరుల దయాబిక్ష కొరకు ఎదురుచూసే అవసరం నాకిక లేదు. ఇప్పుడు నేను ధనవంతుడను. ఈ డబ్బుతో వ్యాపారం చేస్తాను. సకలైశ్వ ర్యాలతో నా యీ శేషజీవితం గడిపే అవకాశం దొరికింది. నృత్యగాన కళాపరివారంతో, వందిమాగదులతో, పరిజనులతో, పరిచారకులతో పలురీతులుగా నా జీవితం పల్లవింప జేసుకుంటాను. సుఖభోగాలతో యీ జీవనం పులకించి పోవాలి.

ఇలా యెన్నో తలచాను. తలపోశాను. ఇది నమ్మక ద్రోహమని నా అంతరాత్మ వ్యతిరేకిస్తున్నప్పటికి నాలోని దురాశ నన్ను ఉన్మాదిని చేసింది అంధుడ్ని చేసింది. నా ప్రభువు క్రీస్తును పట్టించే విషవలయం పన్నింది. దాని పర్యవసానమే నా స్వహస్తాలతో మీకు క్రీస్తును అప్పగించాను. ఇప్పుడు గుర్తించారుకదూ! నేనెవరో!

డబ్బుకోసం ఎంతటి కసాయి పనైనా చేయగల కఠినాత్ముడని, నమ్మక ద్రోహియని, మిత్రద్రోహియని, స్వామిద్రోహియని యింకా ఎన్నో మరెన్నో రీతులుగా అసహ్యించుకుంటూ నీచాతినీచుడు యీ యిస్కరియోతు యూదా అని భావిస్తున్నారు. అవునా....

కాదు... నేను స్వామి ద్రోహిని కాదు. కాకూడదు. అందుకే మీ వద్దకు వచ్చాను. మీ ముందు నిజం ఒప్పు కుంటున్నాను. మేము ప్రేమించి దరిచేర్చిన పన్నెండుగురు శిష్యులలో నేను ఒకడిని. అనేకమంది అభ్యంతరపరచి నప్పటికి ఆయన నన్ను నమ్మి డబ్బు సంచి నాకే యిచ్చాడు. అందరిలా నన్నూ అభిషేకించి ఆయన నామమున అద్భుతములు చేసే అధికారమిచ్చాడు. గ్రామగ్రామాలకు ఇద్దరిద్దరి చొప్పున పరిచర్యకు పంపినపుడు నన్నూ పంపాడు. ప్రభువు నామమున అనేకమైన అద్భుతములు జరిగాయి.

అంధులకు దృష్టి, బధిరులకు వినికిడి, రోగులకు స్వస్థత పేదలకు సువార్త ఉచితంగా లభించాయి. అంధకారం లోనున్న ప్రజలు అనేకమంది గొప్ప వెలుగును చూశారు. ఆ పరిచర్యలో పాల్గొనే అదృష్టం నాకు లభించింది. దిన బత్తెముగాని, సంచిగాని చివరకు జాలె కూడా లేకుండా ప్రయాణం కండని నా ప్రభువు ఆదేశించినపుడు ఆ ప్రకారమే వెళ్ళాము. మైళ్ళకొలది ప్రయాణం, గమ్యం లేని గమనం

అంతులేని ప్రయాస, విడిది, వసతి, మజిలీ లేని మనుగడ అన్నపానాలకు దూరమై దైవరాజ్య సంస్థాపనే ఆశయంగా ప్రతి అడుగు ప్రతి మలుపు ప్రతిమైలు ప్రతి గ్రామం యిలా మా ప్రయాణం కొనసాగింది.

అయితే!

ఆ లేమిలో ఏదో వివరించలేని కలిమి

ఆ ఆకలిలో ఎంతో సంతృప్తి

ఆ అలసటలో ఎంతో విశ్రాంతి

అది ఒక అపూర్వమైన అనుభూతి. ఆ వర్ణీయమైన ఆ అనుభవంలోని ఆనందం అవధులు లేనిది. ఈ

లోకంలోని సమస్త వ్యవహారాలు సకల వ్యాపారాలు, సకల సుఖభోగాలు నా స్వామి సన్నిధానానికి సాటిరావు. ఆ పవిత్ర సన్నిధి కాదని నేను బ్రతుకలేను. అందుకే వచ్చాను.

అయ్యా! ఇదిగో ధనము! మీరిచ్చిన ముప్పది వెండి నాణెములుతో నా కష్టార్జితమునంత జత చేశాను. అంత మాత్రమే కాదు నా జీవిత పర్యంతం మీకు దాసోహం అవుతాను. ఊడిగం చేస్తాను. నన్ను క్షమించి యేసును వదలివేయండి. ఇది కేవలం ధనాశ వలన కలిగిన నా తప్పిదం.

అయ్యా! మీరైనా చెప్పండి! అయ్యా! మీరు కూడా! అయ్యా! నా మాట వినండి! ఒక్కరూ వినరా!

శాంతి సమాధానాలకు, సాత్వీక దయాళుత్వానికి నిధులని పిలువబడే యాజకులైన మీరు ఒక నిర్దోషి రక్తాపరాధానికి పరుగులెత్తుచున్నారా? మీలో ప్రజ్వరిల్లే రక్త దాహానికి బలిగా నన్ను తీసుకోండి. నిజమైన దోషిని నేను. యేసుకు ప్రతిగా నన్ను శిక్షించి నా దోషానికి ప్రాయశ్చిత్తం అనుగ్రహించండి. నిశ్చినితగా ఈ జీవితం కడతేర్తే అవకాశం ఇప్పించండి.

అయ్యలారా! వెళ్ళిపోతున్నారా! నన్ను నా మొరను కాదని యీ ధనమును కాలదన్ని ఒక కసాయిగా నన్ను మిగిల్చి వెళ్ళిపోతున్నారా... అదేదో నన్నే చూసుకోమని సలహా ఇస్తున్నారా...

నాలోని పశ్చాత్తాపానికి,నాలో కలిగిన పరివర్తనకు విలువే లేదా? కలకాలం ఒక దోషిగా బ్రతుకవలసిందేనా? క్రీస్తు శ్రమలలో పాలు లేని యీ బ్రతుకు నిరర్ధకం. ఆయన సిలువను స్పృశించలేని యీ శరీరం నిర్జీవం.

ఆయన సువార్త చాటించలేని యీ మనుగడ నిష్ప్రయోజనం, నిర్వీర్యం, నిష్ఫలం. నిరుపయోగమై యీ బ్రతుకు యిలా అపహాస్యాలకు అవమానాలకు గురి కావలసిందేనా! నాకిక వేరే మార్గమే లేదా!

ఉంది! యీ యూదా జీవితం వ్యర్ధం కాకూడదు నా మరణం అనేకమందికి గుణపాఠం కావాలి. స్వార్ధానికి, స్వలాభానికి నా యేసును అమ్ముకునే ప్రతి స్వార్ధపరునికి నేను మూలకర్తను కావాలి. క్రీస్తుతో వ్యాపారం చేసే ప్రతి వ్యక్తి గుండెలో నిద్రపోతాను. వారి హృదయాంతరాళములో ఆందోళన నవుతాను. క్రీస్తు నామము వాడుకొని స్వలాభాలకు డబ్బు గడించే ప్రతి ద్రోహి జీవితంలో అశానితి జ్వాలలు రగిలించి వారి కుటుంబాలతో సహా భస్మీపటలం చేస్తాను. క్రీస్తును విక్రయించే ప్రతి వ్యక్తికి ఆయన సువార్తలో పాలిభాగం ఉండకూడదు.

అందుకు మార్గం హహహ.... అసు పరిత్యాగం. అవును. ఆత్మహత్య! నా యేసు నన్ను కనికరించక ముందే నేను కన్ను మూయాలి. నా జీవితం కడతేరాలి. నిజమే నాకు చావే పరిష్కారం. అదే సరైన పరిష్కారం.

యేసూ! నా విమోచకుడా! సర్వశక్తిగల నిజమైన దైవ కుమారుడా! ఇదిగో మరోసారి నిన్ను అభినందిస్తున్నాను. నీ శ్రమలో నీ సిలువలో నీ మరణంలో నీ పునరుత్థానములో నీకు శుభమే కలుగును గాక! అంతేగాదు, నిన్ను ప్రేమించి వెదకి ఆశ్రయించి అనుసరించు ప్రతి విశ్వాసికి శుభమే కలుగును గాక!

బోధకుడా! నీకు శుభము.....

(ఉరిత్రాడుతో నిష్క్రమణ)



# అమృతధార 3

**(కొండెపోగు బి. డెవిడ్ లివింగ్‌స్టన్, మార్కాపురం)**

## ప్రభువే అమృతధార

యేసుప్రభువు తనను తాను జలంతో సంధానపరచుకోవడం మనం కొత్త నిబంధనలో అనేక సందర్భాల్లో చూస్తాము. ప్రభువు వారు యొర్దాను నదిలో బాప్తిస్మము పొందారు. ఆయనకు మార్గాన్ని సరాళం చేయుటకు పంపబడిన యోహాను నీటి చెలమ చెంతనే నివసించాడు. అక్కడే ఉపదేశం చేశాడు. ప్రజలకు బాప్తిస్మం యిచ్చాడు.

ప్రభువు వారు దోనెలో కూర్చుని అంటే జలాసీనుడై జనసమూహములకు సువార్త ప్రభోదం చేశాడు. 'ఆ దినమందు యేసు ఇంట నుండి వెళ్ళి సముద్ర తీరమున కూర్చుండెను. బహుజన సమూహములు తన యొద్దకు కూడి వచ్చినందున ఆయన దోనె ఎక్కి కూర్చుండెను' మత్తయి 13:1.

ఆయన సముద్రతీరం వెంట నడుస్తూ జాలరులను పిలిచి తన శిష్యులనుగా మలచుకున్నారు. వారిని మనుష్యులను పట్టు జాలరులను చేశాడు. జాలరులకూ నీటికి అవినాభావ సంబంధం ఉంది. ప్రభువు వారు తన మొదటి సూచక క్రియలో కూడా నీటినే వాడుకున్నాడు. కానా పెళ్ళి విందులో ప్రభువు నీటిని ద్రాక్షారసముగా మార్చివేశారు. సూచక క్రియల్లో ఇదే మొదటి సూచక క్రియ.

ప్రభువు సిలువపై మరణించినపుడు ఆయన గాయముల నుండి రక్తము, నీళ్ళు కారినట్టుగా చదువుతాము. పై అంశాలన్నీ పరిగణలోనికి తీసుకుంటే ప్రభువు తనను జలముగా లోకానికి తెలియజేస్తున్నారు. ఈ జలము అపురూపమైన జీవజలము.

అందుకనే ఆయన 'ఎవడైనను దప్పిగొనిన యెడల నా యొద్దకు వచ్చి దప్పి తీర్చుకొనవలెను' అన్నాడు (యోహాను 7:37). కనుక ఆయనే పరము నుండి కదలి వచ్చిన అమృతధార.

మరో ఆసక్తికరమైన విషయం చూద్దాం. 'అపవిత్రాత్మ ఒక మనుష్యుని వదలిపోయిన తరువాత అది విశ్రాంతి వెదకుచూ నీరులేని చోట్ల తిరుగుచుండును' మత్తయి 12:43. అపవిత్రాత్మ నీళ్ళు లేని తావు వెదుకుతుంది. నీరు అంటే వాడికి ఇష్టం ఉండదు. మన దేశంలో దయ్యం పట్టిన వారికి దయ్యం వదిలించే తంతులో బిందెలతో నీళ్ళు కుమ్మరిస్తారు.

ఆత్మీయార్థంలో నీరు దేవుని వాక్యం. దైవ వాక్య తాకిడి లేని చోట్లనే అపవిత్రాత్మ ఆశిస్తుంది. వాక్యం లేని యిల్లు, వాక్యం లేని హృదయం అపవాదికి మహా యిష్టం.

ఇప్పుడు బైబిల్లో కనిపించే అమృతధారను పరికిద్దాం. ఆదికాండాన్ని గుర్తుకు చేసుకుందాం. తన దాసియైన హాగరును అబ్రాహాము పంపించి వేశాడు. శారా చెప్పినట్లు విన్నాడు. అప్పుడు హాగరు బెయేర్షెబా అరణ్యంలో సంచరించ సాగింది. తన వెంట తెచ్చుకున్న నీళ్ళ తిత్తి ఖాళీ అయిపోయింది. పసివాడైన ఇష్మాయేలు దాహంతో ఏడుస్తున్నాడు. హాగరుకు ఎక్కడా నీటి చుక్క కనిబడలేదు. హాగరు తన కుమారుడి బాధ చూడలేకపోయింది. వాడిని ఒక పొద క్రింద పడుకోబెట్టి దూరంగా కూర్చుని భోరు భోరున ఏడ్చింది.

ఆ రోదన ధ్వనిని, పసిపిల్లవాడైన ఇష్మాయేలు నిస్సహాయ స్థితిని ఆకాశం నుండి దేవుడు చూశాడు. హాగరును పిలిచాడు. ఆమె కన్ను తెరిచాడు. అల్లంత దూరంలో ఆమెకు నీటి ఊట కనిపించింది. అప్పటికప్పుడు అంతర్వాహినిగా ఉన్న ఒక నది భూమిని చీల్చుకుని పైకి వచ్చింది. 'మరియు దేవుడు ఆమె కన్నులు తెరిచినందున ఆమె నీళ్ళ ఊటను చూచి వెళ్ళి ఆ తిత్తిని నీళ్ళతో నింపి చిన్నవానికి త్రాగనిచ్చెను' ఆది. 21:19.

ఆమె అంతకు ముందు అక్కడంతా నీటికై వెదికింది. ఆందోళనగా కలియదిరిగింది. గుక్కెడు నీటికై పరుగు లెత్తింది. అయితే దేవుడు ఆమె కన్నులు తెరిచినపుడే అమృతధార కనబడింది. ఇష్మాయేలు బ్రతికాడు. గొప్ప జనాంగమయ్యాడు. ఆ నీటి చలమ దగ్గరే ఆ అరణ్యంలోనే పెరిగి పెద్దవాడయ్యాడు. చావుకు లోనైన మనిషిని బ్రతికించే ఈ అమృతధార క్రీస్తే. ఇలా ఈ ధార లేదా నీటి ఊట ఆదికాండంలో అక్కడక్కడా దర్శనమిస్తుంది.

మరో ఉదంతం చూద్దాం. తన కుమారుడైన ఇస్సాకు పెళ్ళి చెయ్యాలి. అనుకున్నదే తడవుగా అబ్రాహాము తన పెద్ద దాసుడైన ఎలియాజరును పిలిచాడు. సూచనలిచ్చి తన

స్వజనం వద్దకు పంపాడు. ఇస్సాకుకు భార్యను తీసుకు రమ్మన్నాడు. ఆ మీదట ఎలియాజరు మెసపుటేమియాకు ప్రయాణం కట్టాడు. నాహోరు పట్టణం చేరాడు. నీళ్ళ ఊట దగ్గర నిలుచున్నాడు. ఆ నీటి ఊట వద్దే ప్రార్థన చేశాడు. తన యజమానుడి కుమారుడికి భార్య ఎవరో బయలుపరచ మని ఆ ఊట వద్దే దేవుణ్ణి వేడుకున్నాడు. దేవుడు ఈ దాసుడికి జవాబిచ్చాడు.

మరో సందర్భంలో యాకోబు తన మామ లాబాను వద్ద కొలువు చేసినప్పుడు గొర్రెల్ని, మేకల్ని కాసేవాడు. దేవుడు యాకోబును బట్టి లాబానును ఆశీర్వదించాడు. సంపద వృద్ధి అయింది. యాకోబుకు లాబాను కుమార్తె లిద్దరితో వివాహ మయ్యింది. ఆ కొలువు చాలించి తన స్వదేశం వెళ్తానన్నాడు యాకోబు. అప్పుడు నేను నీకు ఏం ఇవ్వాలి? ఇన్నాళ్ళు కొలువు చేశావు గదా! అంటూ ప్రశ్నించాడు లాబాను. అప్పుడు యాకోబు చారలు, పొడలుగల మందను కోరుకున్నాడు. అలాగేనని లాబాను వాటిని వేరు చేశాడు. చారలు, పొడలుగల మంద వృద్ధి అయింది. కాని మిగతా మంద తగ్గిపోయింది. అందుకు యాకోబు చేసింది ఒక చిన్న పనే! మందలు చూలు కట్టేందుకు వచ్చేటప్పుడు చినారు, జంగిసాలు అనే వృక్షపు చువ్వల్ని అక్కడక్కడా తాట తొలగించి వాటిని నీళ్ళు తాగేందుకు వచ్చి జతకట్టే జంట చూసేలా నీటి కాలువలో పెట్టాడు. ఇలా చేయడం వల్ల చారలు, పొడలున్న మంద వృద్ధి అయింది. యాకోబు మందను వృద్ధి పరచిన నీటి ప్రవాహం ఒక మార్మికమైన అమృతధారయే! లేకుంటే అలా జరగడం ఆశ్చర్యం (ఆది.30:37-43).

అలాగే మన జీవితాన్ని సమృద్ధి జీవనంతో నింపేది, వృద్ధి కలుగజేసేది క్రీస్తు అనే అమృతధారే! ఆ ఊట చెంత ఉన్నామా?

## పీషోను నదే సంధూ నది

బైబిల్‌లోని ఆదికాండం గ్రంథంలో రెండో అధ్యాయాన్ని గమనిస్తే ఏదేను వనమును తడుపుటకు ఒక నదిని దేవుడు ఏర్పాటు చేసినట్టు చూస్తాము. ఆ నది నాలుగు పాయలైంది. అవి పీషోను, గీహోను (నైలునది), హిద్దెకేలు (టైగ్రిస్), యూఫ్రటీసు. ఇవే మొట్టమొదట పుట్టిన నదులు. ప్రపంచ వ్యాప్తంగా అనేక నదులున్నాయి. ఈ భూమి మీద ప్రవహిస్తున్న నదులన్నీ పైన పేర్కొన్న నాలుగు నదుల నుండే ఉద్భవించాయి.

తొలి మానవుడైన ఆదాము నుండే సకల మానవజాతి ఉద్భవించినపుడు ఏదేనులో పుట్టిన నది నుండే నదులన్నీ ఉద్భవించడం అస్వాభావికమైన విషయమేమీ కాదు. అలాగే ఇపుడు మనం చూస్తున్న జంతువులు, వృక్షాలు ఏదేనులో భూమిపై దేవుడు కలుగుజేసిన దృష్టి నుండే వచ్చాయి. అలాగే భూతలం మీద ప్రవహించే నదులన్నిటికీ మాతృక ఏదేనులో పుట్టిన నదే! ఈ నది నాలుగు శాఖలైంది. ఆ శాఖలు అక్కడక్కడా అంర్వాహినులుగా మారి భూతలంపై మరెక్కడెక్కడో బాహిర నదులుగా అవతరించి ఉండవచ్చు.

ఆదికాండంలోని రెండవ అధ్యాయంలో పేర్కొన్న పీషోను, గీహోను, హిద్దెకెలు, యూఫ్రటీసు అనే నదుల పరీవాహక ప్రాంతాల్లోనే గొప్పగొప్ప నాగరికతలు వెలశాయి. మొదటి నది అయిన పీషోను హవీలా దేశమంతటి చుట్టూ పారుతూ ఉన్నది. హవీలా అంటే వలయం అని అర్థం. అయితే ఈ హవీలా దేశం ఏది? ఇది ఉత్తర అరేబియా అని తెలుస్తుంది.


గొప్ప ఆహ్వానము

ప్రతినెల రెండవ శుక్రవారము రాత్రి 10 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు

**సంపూర్ణ రాత్రి ప్రార్థన జరుగును.**

స్థలము : యు.సి.యల్.ఐ. చర్చి, బాప్టిస్ట్ ప్రెయర్ హాల్ దగ్గర, ప్రార్థన కొండ (ఒంగోలు కొండ), కొండమిట్ట, ఒంగోలు - 523 001

మీ వ్యక్తిగత, కుటుంబ అవసరతల కొరకు, అన్ని సమస్యల కొరకు ప్రార్థనలు చేయబడును

రండి కలిసి ప్రభుని ఆరాధించెదము.

# సువార్తలలోని యేసు కథ 88

యుగాంతమును గురించి యేసు తన శిష్యులకు చెప్తూ వేదనలు ప్రారంభం అయినప్పుడు మొదట తన పేరు మీద అనేకులు వచ్చి శిష్యులను మోసం చేస్తారని యుద్ధాలు, భూకంపాలు సంభవిస్తాయి. ఇది ప్రారంభము. అంతం వచ్చేసరికి మధ్యకాలంలో శిష్యులకు శ్రమలు. శిష్యులు అధికారుల వలన హింసింపబడి చంపబడతారు. పాపం పెరగటం వల్ల అనేకుల్లో ప్రేమ చల్లారిపోతుంది. కాని చివరిదాక పట్టుదలతో నిలుచున్న వానినే దేవుడు రక్షిస్తాడు.

దేవుని రాజ్యాన్ని గూర్చి చెప్పే మంచి వార్త దేశాలన్నిటికిని ఒక ఋజువుగా ఉంటుంది. అప్పుడు అంతం వస్తుంది. అసహ్యం కలిగించేది, సర్వనాశనం కలిగించేది పవిత్రస్థానంలో నిలుచుని ఉండటం మీరు చూస్తారు. దీన్ని గురించి దానియేలు ప్రవక్త మాట్లాడాడు అని వారికి చెప్పాడు.

ఆ కష్టకాలం గడచిన వెంటనే దేవుడు సూర్యుడిని చీకటిగా చేస్తాడు. చంద్రుడు వెలుగునివ్వడు. నక్షత్రాలు ఆకాశం నుండి రాలిపోతాయి. ఆకాశంలోని శక్తులు కదలిపోతాయి అని యెషయా 13:10, 34:4లో ప్రస్తావించాడు. అప్పుడు మనుష్యకుమారుడు శక్తితో గొప్ప తేజస్సుతో ఆకాశంలోని మేఘాలపై రావటం వాళ్ళు చూస్తారు.

అప్పుడు దేవుడు తన దూతల్ని గొప్ప బూరధ్వనితో పంపుతాడు. ఆ దూతలు నలువైపుల అంటే ఆ చివరి నుండి ఈ చివరిదాక గాలించి దేవుడెన్నుకున్న వారిని ప్రోగుచేస్తారు. ఇక ఇప్పుడు అంజూరపు చెట్టు ఉపమానాన్ని గురించి నేర్చుకోండి వాటి రెమ్మలు మృధువై ఆకులు చిగురించగానే ఎండాకాలం దగ్గరకు వచ్చిందని మీకు తెలిసిపోతుంది. అదే విధంగా నేను చెప్పినవన్నీ చూసిన వెంటనే ఆయన దగ్గరలోనే ఉన్నాడని అంటే మీ తలుపు ముందే ఉన్నాడని తెలుసుకుంటారు. ఇది సత్యం. ఇవన్నీ జరిగేదాక ఈ తరము వాళ్ళు జీవించే ఉంటారు. ఆ రోజు ఎప్పుడు సంభవిస్తుందో తండ్రికి మాత్రమే తెలుసు. భూమి, ఆకాశము నశించిపోతాయి. కాని నా మాటలు శాశ్వతంగా నిలచిపోతాయి. అన్నాడు.

మీ ప్రభువు ఏ రోజు రానున్నాడో మీకు తెలియదు గనుక సిద్ధంగా ఉండండి అన్నాడు. ఈ విషయం మాట్లాడేటప్పుడు పాత నిబంధనలోని నోవహు దినములు ప్రస్తావించాడు. నోవహు తన ఇంటి ముందే పెద్ద ఓడను ఒకటి చాలమంది మనుష్యులతో వంద సంవత్సరములు పైగా కష్టించి నిర్మిస్తూ రాబోయే ప్రపంచ నాశనాన్ని గురించి చెప్తూ మారుమనస్సు పొందమని చెప్తుంటే, ఈ మాట మా చిన్నతనం నుండి వింటున్నాములే అని నిర్విచారంగా తింటూ త్రాగుతూ పెండ్లిండు చేసుకుంటూ ఉన్నారు. ప్రళయం వచ్చి వాళ్ళంతా కొట్టుకొని పోయేటంత వరకు ఈ విధంగా జరుగుతుందని వాళ్ళకు తెలియదు అన్నాడు. అలాగే లోతు దినాల్లో ఇంకొంచెం ఎక్కువ శరీరానుసారంగా ఇండ్లు (అపార్టుమెంట్లు) కట్టుచు వ్యవసాయాభివృద్ధి చేసుకుంటూ దేవుని మరిచారు. ఒక తెల్లవారు జామున లోతు ఆ పట్టణాలను విడిచిపోగానే ఆకాశం నుండి అగ్ని గంధకం కుమ్మరించబడి ఆ పట్టణాలు పల్లెలు మాడి మసైపోయాయి.

ఆ ప్రకారమే మనుష్య కుమారుడుని ప్రత్యక్షత దినము ఉంటుంది అని యేసుప్రభువు చెప్పాడు. కాబట్టి లోతు భార్యని జ్ఞాపకములో ఉంచుకోండి తన ప్రాణమును రక్షించుకొనగోరు వాడు దానిని పోగొట్టుకొనును. దాని పోగొట్టుకొనువాడు దానిని సజీవముగా కాపాడుకొనును అని ముగించాడు.

అప్పుడు శిష్యులు – ప్రభువా, ఇది ఎక్కడ? అన్నారు. మరణించిన మనిషి శవం కాని ఇంత ఏ జీవి కానిది పీనుక ఎక్కడ ఉంటుందో రాబందులు లేక గద్దలో కనిపెట్టి కనుక్కుంటాయి. అదే విధంగా శరీరానుసారులు ఆత్మీయంగా చనిపోయిన వారి మీదకు శిక్ష (రాబందులు) వస్తుంది.

# రాగమాలిక

(గేయ రచన : గోను రాజమణి, అమెరికా)

1. నీ జనన కేక నే వినిన ఘడియనే
పరికించితి నీ జీవిత పుటలన్
నిశ్చయించితి నీ తోడుగ నిలిచి
పయనింపగ నీ జవన గమనం
పలికింపగ నీలో వసంతరాగం

2. పాలబుగ్గల పసికందువుగా
పాఠశాలకై పయనించు వేళ
ప్రార్థించుటకై మోకరిల్లగా
పల్లవించితి నీ తల్లిమోమున
దరహాస మధుర మోహనరాగం

3. యవ్వన కుసుమం వియగనే
పరువపు చినుకులు కురియగనే
కలిమి లేములలో కష్టసుఖములో
కన్నీరు తుడిచే కులసతి నొసగి
పులకింపజేసితి కళావతి రాగం

4. లోకపు ఆశల పాశములో
చీకటి బ్రతుకుల కూటమిలో
ఆటల పాటల అల్లరిలో
అలమటించు నీ యాత్మను బ్రోవను
బలికించితి రుధిరామృత శ్రీరాగము

5. కోరికలనెడి సుడిగాలిలో
బాధ్యతలనెడి జడివానలో
అనురాగ ద్వేషపు అలజడిలో
కలతనొందు నీ జీవన నావ
సిలువ చేరగా పాడితి తోడి

6. సంధ్యాసమయ సమీపములో
వార్ధక్యపు రేఖల సమూహములో
నిరాశ నిస్పృహ భీకర ఛాయలలో

# North East West South వార్తలు

## ఛత్తీస్‌ఘర్‌లో 11 మంది పాస్టర్ల అరెస్ట్

ఛత్తీస్‌ఘర్‌లో సర్జుగా జిల్లాలోని ఒక గ్రామంలో ఫిబ్రవరి 17వ తేది రాత్రి జరుగుతున్న ఒక ప్రార్ధన కూడికపై బి.జె.పి. గూండాలు దాడిచేసి పాస్చర్లను, విశ్వాసులను కొట్టారు. ఈ కూడికకు పలువురు పాస్టర్లు హాజరయ్యారు. స్థానిక క్రైస్తవ సంఘం పోలీసుల అనుమతి పొందిన తర్వాతనే ఈ ప్రార్ధన కూడికను ఏర్పాటు చేసింది. దాడికి బి.జె.పి. శాసనసభ్యుడు నాయకత్వం వహించాడు.

అక్కడ మతమార్పిడిలు జరుగుతున్నవని ఆ శాసన సభ్యుడు ఫిర్యాదు చేయగా, పోలీసులు వచ్చారు. అప్పటికే బి.జె.పి. గూండాలు బ్యానర్లు, బైబిళ్ళు చించివేశారు. మైకులు విరగ్గొట్టారు. ఇంత జరిగినా పోలీసులు గూండాలకు మద్దతు పలికి 11 మంది పాస్టర్లను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళారు. వారిపై కేసు నమోదు చేశారు.
**కందమాల్ జిల్లాలో హత్య :** ఒరిస్సాలోని కందమాల్ జిల్లాలో రుదంగియా అనే గ్రామంలో ఆదివాసి క్రైస్తవుని ఫిబ్రవరి 19వ తేదీన హిందుత్వ గూండాలు దారుణంగా హత్య చేశారు. ఈ క్రైస్తవుని అడవులలోకి తీసుకుపోయి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు జరుగలేదు.

## క్రిస్టియన్ మిషనరీ స్కూళ్ళకు త్వరలో ప్రభుత్వ సహాయం

క్రైస్తవ మైనారిటీ పాఠశాలలకు రాష్ట్రప్రభుత్వం ఆర్ధిక సహాయం చేయడానికి నిర్ణయించింది. 1255 పాఠశాలల్లోని 44 వేల 962 మంది విద్యార్ధులకు టీచర్ల కొరత తీర్చనున్నది. ఒక్కొక్క విద్యార్ధిపై సుమారు అయిదు రూపాయలు నెలకు ఖర్చు చేయాలని సంకల్పించింది. స్కూళ్ళ విద్యాశాఖ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి స్థాయిలో త్వరలో నిర్ణయాలు తీసుకుంటారని తెలిసింది. మన రాష్ట్రంలో క్రైస్తవ యాజమాన్యాల నిర్వహణలో 1355 ఎయిడెడ్ స్కూళ్ళు పనిచేస్తున్నాయి. వీటిలో టీచర్ల కొరత అధికంగా వుంది. టీచర్ల కొరత వల్ల 44,962 మంది విద్యార్ధులకు విద్య లభించటం లేదు. ఈ స్కూళ్ళు అధికశాతం ఎస్సీ, ఎస్టీలు నివసించే ప్రాంతాలలో వున్నాయి. వీటికి 7,230 మంది ఉపాధ్యాయుల అవసరం వుంది. కాని, ప్రస్తుతం 4544 మంది వున్నారు ఎయిడెడ్ స్కూళ్ళలో కొత్తగా నియమించబడే టీచర్లకు గత తెలుగుదేశం ప్రభుత్వం ఎయిడ్ ఇవ్వటం నిలిపేసింది. దీని ఫలితంగా రిటైరైన టీచర్ల స్థానంలో క్రొత్త వారి నియామకం జరగలేదు. కావున టీచర్ల కొరత కారణంగా విద్యా కుంటుపడింది. ఈ వాస్తవాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. విషయాలు తెలుసుకుని, సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను, ఆయన ఆదేశించారు. ఆ పిమమట విద్యాశాఖ అధికారులు ఒక నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు దీన్ని ఆమోదించారు. త్వరలో ముఖ్యమంత్రికి అందజేస్తామని, ఆయన ఏర్పాటు చేసే సమావేశంలో చర్చలు జరిపిన తర్వాత తగు నిర్ణయాలు తీసుకుంటారని ఒక ఉన్నతస్థాయి అధికారి చెప్పారు. ఏదో ఒక విధంగా క్రిస్టియన్ మిషనరీ స్కూళ్ళను ఆదుకొనకపోతే, అవి మూతబడతాయని, దీనివల్ల ఎస్సీ, ఎస్టీ పిల్లలకు విద్య దూరమవుతుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.